# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 18 | ఆదివారం 19-01-2025 | పేజీలు : 12 | వెల-6





లోకేష్ నేతృత్వంలో టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ గారికి కోటి సభ్యత్వాలతో ఘననివాళి

సభ్యత్వ నమోదులో టీడీపీ సాధించిన రికార్డులు

మొత్తం సభ్యత్వాలు 1,00,00,000+ (10.05 మిలియన్లు)

11 నియోజకవర్గాల్లో లక్ష మార్క్ ను దాటి సభ్యత్వాలు నమోదయ్యాయి

105 నియోజకవర్గాల్లో 50 వేల మార్క్ నుదాటి సభ్యత్వాలు నమోదయ్యాయి

కార్యకర్తల ప్రమాద బీమాను రూ.2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచిన నారా లోకేష్


# ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం

**కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకుంది**

**ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుంది**

**ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**






మైదుకూరు చీఫ్ బ్యూరో జనవరి 18 :పల్లె వెలుగు

తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా మైదుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

**రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్**

రాజకీయాలకు కొత్త నిర్వచనం తెచ్చింది ఎన్టీఆరే. రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదు.. పేదల జీవితాలను మార్చి చూపడమని ఆయన ఆచరణలో చూపించారు. కేవలం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైంది. ఒకప్పుడు మనల్ని మదరాసీ అనేవారు. ఢిల్లీని గడగడలాడించి, తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్. సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. దేశ చరిత్రల్లో రాజకీయాలకు కొత్తరూపు ఇచ్చారు.

-మిగతా 2లో

## సీఎం చంద్రబాబు ప్రకటించిన పనితీరు ర్యాంకుల్లో 7 వ స్థానంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**రాష్ట్ర మంత్రులు, ఎంపీలకు క్లాస్ పీకిన ముఖ్యమంత్రి**

**కేంద్ర ప్రభుత్వ నిధుల సాధనకు ఎంపీలు రాష్ట్ర మంత్రుల మధ్య సమన్వయం పెరగాలన్న సీఎం**

**తమకు కావాల్సింది ఫోటో లకు పోజులు కాదు ఫలితాలని తేల్చిచెప్పిన సీఎం**

**ప్రభుత్వ కార్యక్రమాలపై సోసియల్ మీడియాలో విస్తృత ప్రచారం చేయాలన్న సీఎం**



నంద్యాల ప్రతినిధి. జనవరి 18 పల్లె వెలుగు

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపీ ల పనితీరుపై ప్రకటించిన ర్యాంకుల్లో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి 7 వ స్థానంలో నిలిచారు.అమరావతిలో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రులు, టీడీపీ పార్లమెంట్ సభ్యులతో సమావేశం జరిగింది . ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ సోషల్ మీడియా వినియోగంలో విఫలం అయ్యారని మండిపడి,

-మిగతా 2లో

## పారిశుధ్య కార్మికులతో కలిసి గ్రీన్ వాక్ చేసిన సీఎం








**వైఎస్సార్ జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన**

**మైదుకూరులో స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం**

**రాయల సెంటర్ నుంచి జడ్పీ హైస్కూల్ వరకు గ్రీన్ వాక్**



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ వైఎస్సార్ జిల్లా మైదుకూరులో 'స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ్ దివస్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ్య కార్మికులతో కలిసి గ్రీన్ వాక్ చేశారు. మైదుకూరులో రాయల సెంటర్ నుంచి జడ్పీ హైస్కూల్ వరకు గ్రీన్ వాక్ చేశారు. జడ్పీ హైస్కూల్లో సీవరేజి ట్రీట్ మెంట్ పథకానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరికం లేని సమాజం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఎడారిగా మారకుండా నాడు ఎన్టీఆర్ కాపాడారని తెలిపారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరితో రాయలసీమ రతనాల సీమ కావాలని పునాది వేశారని వివరించారు.

రాయలసీమలో సూక్ష్మ నీటిపారుదల వ్యవస్థ కోసం 90 శాతం రాయితీ ఇచ్చామని చంద్రబాబు గుర్తుచేశారు. కానీ, వైసీపీ ప్రభుత్వంలో ఆ సబ్సిడీని ఎత్తివేశారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వంలో తాము మైక్రో ఇరిగేషన్ కు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నామని చెప్పారు. కడపలో ఒకప్పుడు ముఠా కక్షలు ఉండేవని, ముఠాలను పూర్తిగా అణచివేసిన పార్టీ టీడీపీ అని అన్నారు.

-మిగతా 2లో

# ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం

ఇవాళ దేశమంతా ఆహార భద్రత గురించి మాట్లాడుతున్నారు కానీ ఆనాడే పేదలకు రూ. 2కే కేజీ బియ్యం ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. పేదలకు రూ. 35 పింఛను ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేడు రూ. 4 వేలు పింఛను ఇస్తున్నాము. పేదలకు పక్కా ఇళ్లకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. రాజకీయాల్లోకి చదువుకున్న వారిని తీసుకొచ్చారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించారు. మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచాడంటే ఆనాడు ఎన్టీఆర్ వేసిన పునాదే కారణం. మనలానే ఎన్టీఆర్ కూడా సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పనిచేసి అంచెలంచెలుగా ఎదిగారు. క్రమశిక్షణతో జీవించారు. ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ వినీలాకాశంలో వెలుగొందారు. రాముడు ఎలా ఉంటాడో మనకు తెలీదు. మనకు రాముడు, శ్రీక ృషు?డు అంటే ఎన్టీఆరే అని చంద్రబాబు అన్నారు.

**సంక్షేమానికి నిర్వచనం ఎన్టీఆర్**

ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. రాజకీయాల్లో రాణించాలని మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. దేశంలో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లకు పునాది వేసింది ఎన్టీఆరే. ఆడబిడ్డలు చదువుకోవాలని మహిళా విశ్వవిద్యాలయం పెట్టారు. కర్షక, కార్మిక, మైనారిటీ సోదరులకు సంక్షేమం అందించారు. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల. పేదరికం లేని సమాజం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. ఆనాడు ఎన్టీఆర్ రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎండిపోయిన ప్రాంతానికి సాగు నీరందించేందుకు తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కడప జిల్లాలో గండికోట ఎన్టీఆర్ చలవేనని చంద్రబాబు గుర్తు చేశారు.

**వైసీపీ నేతలకు తెలిసింది కథలు చెప్పడమే**

కడప జిల్లా వైసీపీ నేతలు కథలు చెప్పారే కానీ చేసిందేమీ లేదు. టీడీపీ చేసిన అభివ ృద్ధి మినహా వారు ఏమీ పట్టించుకోలేదు. నీటి పారుదల ప్రాజెక్టులు కట్టింది టీడీపీనే. భవిష్యత్ లో కడప జిల్లా హార్టికల్చర్ హబ్ గా తయారవుతుంది. వరి కంటే పండ్ల తోటలు వేసుకుంటే నాలుగింతలు లాభం వస్తుంది. అరటి, కమలా తోటలకు ప్రాధాన్యత ఇచ్చాం. మైక్రో ఇరిగేషన్ కి 90 శాతం సబ్సిడీ ఇస్తే దాన్నీ తీసేశారు. మేము వచ్చాక మళ్లీ సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టాము. ఒకప్పుడు కడపలో ముఠా కక్షలు ఉండేవి. ముఠాలను పూర్తిగా అణిచివేసిన పార్టీ తెలుగుదేశం. కడప ఎయిర్ పోర్టుకు రూ. 250 కోట్లతో టన్నెల్ కడుతున్నాము. అప్పట్లో నేనే రన్ వే, నైట్ ల్యాండింగ్ సౌకర్యం కల్పించాను. గత ఐదేళ్లో ఒక్క ఫ్లైట్ రాలేదు. ఇకపై కడప ఎయిర్ పోర్టు నుంచి ఎక్కడికైనా వెళ్లిరావచ్చు. ప్రపంచంలోనే అందమైన ప్రదేశాల్లో గండికోట ఒకటి. ఈ ప్రాంతాన్ని టూరిజం కోణంలో అభివ ృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు వస్తాయి. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. గండికోటకు కేంద్రం ఇప్పటికే రూ. 80 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివ ృద్ధి చేస్తాము. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు విషయంపై ఆలోచన చేస్తాను. గత పాలకులు ఐదేళ్లు మాటలు చెప్పారు. రాజోలు ఆనకట్టకు ఒక తట్ట మట్టి వేయలేదు. రాజోలిబండ ఆనకట్ట అభివ ృద్ధి చేసి 90 వేల ఎకరాలకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

**సీమ రైతాంగం మీసం తిప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి**

ఏపీ జీవనాడి పోలవరం. 4 వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వ ృథాగా పోతోంది. నేను ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రాయలసీమలో ప్రాజెక్టులను నీటితో నింపాను . పోలవరం నుంచి 300 టీఎంసీల నీరు సీమకు వస్తే ఇక్కడ ప్రగతి పరుగులు పెడుతుంది. గత ప్రభుత్వం పోలవరాన్ని గోదావరిలో ముంచేసింది. రూ. 12,157 కోట్లు కేంద్రం ఫేజ్ వన్ కింద ఇవ్వడంతో డయాఫ్రం వాల్ ప్రారంభించాం. రెండేళ్లలో పోలవరం పూర్తిచేస్తాం. ఇప్పటికే పోలవరం కృషా? అనుసంధానం చేశాం. క ృషా? డెల్టాలో వాడే నీరు శ్రీశైలం ద్వారా సీమకు అందించాం. రాబోయే రోజుల్లో పోలవరం-బనకచర్ల అనుసంధానం చేయగలిగితే గేమ్ ఛేంజర్ అవుతుంది. బనకచర్ల వరకూ నీరు తీసుకురావడం నా జీవితాశయమని చంద్రబాబు చెప్పారు.

**రాష్ట్రాభివ ృద్ధికి కేంద్రం చేయూత**

కేంద్ర సాయంతో ఏపీ అభివ ృద్ధి పట్టాలెక్కింది. ఏపీ ప్రజలు 21 పార్లమెంటు సీట్లు గెలిపించారు. వెంటిలేటర్ పై ఉన్న ఏపీకి కేంద్రం ఆక్సిజన్ అందించింది. అమరావతి పనులు జరుగుతున్నాయి. పోలవరం పనులు వేగవంతయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ వచ్చింది. రూ. 50 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులను మూడేళ్లలో పూర్తిచేస్తాం. రూ. 70 వేల కోట్లతో రైల్వే లైన్లు వేస్తున్నారు. 12.94 శాతం వ ృద్ధి రేటు సాధించాము. దీన్ని 15 శాతానికి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాము. టీడీపీకి ఒక చరిత్ర ఉంది. నేషనల్ ఫ్రంట్ ను ఎన్టీఆర్ ను అధికారంలోకి తెచ్చారు. ఎన్డీఏ కన్వీనర్ గా నేను ఇద్దరు ప్రధానుల నియామకంలో ముఖ్యపాత్ర పోషించాను. ఎన్డీఏ వన్ లో వాజ్ పేయి గారికి సహకరించి సమైక్యాంధ్రను అభివ ృద్ధి చేశాము. ఎన్డీఏ 2 లో ప్రధాని మోదీ నాయకత్వంలో పనిచేశాము. ఇప్పుడూ పనిచేస్తున్నాము. నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ అభివ ృద్ధి చెందిన దేశంగా నిలుస్తుంది. తెలుగుజాతి నెంబర్ వన్ గా ఉండాలనేది నా సంకల్పం.



**కార్యకర్తల సంక్షేమానికి నారా లోకేష్ పెద్ద పీట**

కోటి సభ్యత్వాలతో టీడీపీ రికార్డు స ృష్టించింది. నారా లోకేష్ టీడీపీ జాతీయ కార్యదర్శి అయ్యాక కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేశారు. రూ.130 కోట్లతో కార్యకర్తల బీమా, సంక్షేమానికి వెచ్చిస్తున్నారు. మిమ్మల్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాము. తెలుగుదేశం కార్యకర్తలు నాకు ప్రాణ సమానం. అవినీతిపై ప్రశ్నించిన ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను బలితీసుకున్నారు. ఆ కార్యకర్తల స్ఫూర్తి తెలుగుదేశానికి శ్రీరామ రక్ష. నేను ఏ పనిచేసినా ముందుగా కార్యకర్తల గురించి ఆలోచన చేస్తాను. ఎన్టీఆర్ స్ఫూర్తితో కార్యకర్తలు ఇంకా వేగం పెంచాలి. మొన్నటి ఎన్నికల్లో ఒక చరిత్ర స ృష్టించాం. కడప జిల్లాలోనూ 10కి ఏడు గెలిచాం. కడప పార్లమెంటులో 7కి ఐదు గెలిచాం. ఇంకొంచెం కష్టపడితే కడప పార్లమెంటు స్థానం కూడా మనకే దక్కేది. ఈసారి ఎన్నికల్లో కడప జిల్లాలో 10కి 10 సీట్లు గెలవాలి. గడిచిన ఐదేళ్లు ప్రజలకు స్వేఛ్ఛ లేదు. విర్రవీగిన నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్టీఆర్ మరణించి 29 ఏళ్లయినా ఆయనపై ప్రజల్లో అభిమానం అలాగే ఉందంటే ఆయన చేసిన మంచి పనులు కారణం. ఎన్టీఆర్ గారి 29వ వర్ధంతి సందర్భంగా కార్యకర్తలు... పేదరికం లేని సమాజం కోసం నిరంతరం పనిచేస్తామని సంకల్పం చేయాలి. శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో కడపలో 6 నెలల్లో పార్టీ కార్యాలయం పూర్తిచేస్తాం. ఆగస్టు 15 నాటికి కడపలో పార్టీ ఆఫీస్ ప్రారంభిస్తాము. స్వర? ఆంధ్ర- స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మైదుకూరులో ప్రారంభిస్తున్నాము. ప్రతి నెలా 3వ శనివారం రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం జరుగుతుంది. మన ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆలోచనలు బాగుంటాయి. అందరం కలిసికట్టుగా స్వచ్ఛాంధ్ర సాధిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు

## సీఎం చంద్రబాబు ప్రకటించిన పనితీరు ర్యాంకుల్లో 7 వ స్థానంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

రాష్ట్ర మంత్రులు, ఎంపీలకు క్లాస్ పీకీ, తనకు కావాల్సింది ఫోటోలు, ఫోజులు కాదు ఫలితాలని తేల్చిచెప్పారు.ప్రభుత్వ కార్యక్రమాలపై సోషల్ మీడియా లో విస ృతంగా ప్రచారం చేయాలని సిఎం ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న 53 శాతం అనుకూల ఓటింగ్ ను 60 శాతానికి తీసుకొని వెళ్ళాలన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధుల సాధనకు ఎంపీలు, రాష్ట్ర మంత్రుల మధ్య సమన్వయం పెరగాలన్నారు. ఎమ్మెల్యే తప్పుచేస్తే ఇన్చార్జి మంత్రులదే బాధ్యత అని హెచ్చరించారు.క్షేత్రస్థాయిలో సమస్యలు ఇన్చార్జి మంత్రులకు చెప్పి పరిష్కరించాలన్నారు.ఎమ్మెల్యేలు ,ఎంపీలు ఇన్చార్జి మంత్రి సమన్వయంతో పనిచేయాలన్న సిఎం ఆదేశించారు.ఎంపీ లకు పార్టీ సమావేశాల కంటే ఇతర పనులు ఎక్కువ అయ్యాయా అంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేస్తూ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీక ృష?దేవరాయులు ను ప్రశ్నించారు.ఇన్చార్జి మంత్రులు, ఎంపీలు జిల్లాల వారీగా పనితీరు ఆధారంగా రాంక్యులు ప్రకటించిన సిఎం.సిఎం ప్రకటించిన ర్యాంకుల్లో తొలి 3 స్థానాల్లో క ృషా?, చిత్తూరు,ఎన్టీఆర్ జిల్లాలు కాగా,సిఎం ప్రకటించిన ర్యాంకుల్లో చివరి 3 స్థానాల్లో కడప,అల్లూరి,తూ.గో.జిల్లాలున్నాయి.సామాజిక మాధ్యమాల్లో చివరి స్థానంలో నంద్యాల ఎమ్మెల్యే, మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ నిలిచారు

## నంద్యాలలో నిర్వహించబోయే జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలి

**-టిడిపి నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**




**నంద్యాల ప్రతినిధి:- జనవరి 18 పల్లె వెలుగు** నంద్యాల నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కల్పించాలానే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల బొమ్మల సత్రం ఆర్ట్స్ కాలేజ్ నందు జనవరి 21 వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహించబోయే జాబ్ మేళా గోడపత్రికను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గ చేతులా మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ, నంద్యాల నిరుద్యోగ యువతి యువకులు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం పొంది తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్కిల్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతీ ప్రసాద్ , మాజీ కౌన్సిలర్ క ృపాకర్ , స్కిన్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.




## నంద్యాల జ్ఞానాపురంలో స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛది వస్ కార్యక్రమాన్ని నిర్వహించిన టిడిపి నాయకులు



**నంద్యాల ప్రతినిధి :- జనవరి 18 పల్లె వెలుగు** నంద్యాల స్థానిక 33వ వార్డు జ్ఞానపురం నందు వార్డు ఇన్చార్జ్ జోసఫ్ ఆధ్వర్యంలో స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాల్సిన భాధ్యత మనందరి పైన ఉందన్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వఛతేకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛ దివస్" ప్రతీ నెల 3 వ శనివారం కార్యక్రమం క్రమం పాల్గొని మన పరిసరాలను మనం శుద్ధంగా ఉంచుకోవాలని తెలియజేశారు . అనంతరం మున్సిపాలిటీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ ప్రవీణ్ , ధనరాజు , ఓబులేసు , రాముడు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులతో కలిసి గ్రీన్ వాక్ చేసిన సీఎం చంద్రబాబు

పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి జీవనాడి వంటిదని తెలిపారు. పోలవరం దిగువన వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఇంకా రూ.85 వేల కోట్లు కావాలని, పోలవరం పూర్తి చేయడమే తన కల అని వెల్లడించారు. పోలవరం నుంచి 300 టీఎంసీల నీరు వస్తే... రాయలసీమ నుంచి రతనాల సీమగా మారుతుందని వివరించారు. తాను రాయలసీమలోనే పుట్టానని, రాయలసీమ రుణం తీర్చుకుంటానని చంద్రబాబు ఉద్ఘాటించారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు, బనకచర్లకు నీళ్లు తీసుకురావడమే తన జీవితాశయం అని స్పష్టం చేశారు. రాజోలిబండ ప్రాజెక్టును కూడా అభివ ృద్ధి చేస్తామని, 90 వేల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పారు. ఒకప్పుడు ఐటీ అంటే హేళన చేశారని, కానీ ఇప్పుడు తాము వాట్సాప్ గవర్నెన్స్ ను కూడా తీసుకువస్తున్నామని అన్నారు. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ని ఉపయోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. కూటమిని నమ్మి ప్రజలు ఓట్లేశారని, రాష్ట్రంలో అభివ ృద్ధి జరుగుతోందని వ్యాఖ్యానించారు. రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత తీసుకున్నామని, రాష్ట్రంలో రోడ్లను బాగుచేస్తున్నామని చెప్పారు.

తెలుగుదేశం పార్టీ పరంగా ఒక కోటి సభ్యత్వాలతో చరిత్ర స ృష్టించామని చంద్రబాబు సగర్వంగా చెప్పారు. కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉంటున్నామని, సభ్యత్వం తీసుకున్న వాళ్లు మరణిస్తే రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేళ ప్రకటన విడుదల చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**నేడు ఎన్టీఆర్ వర్ధంతి**

**ఎన్టీఆర్ సినీ ప్రస్థానాన్ని, రాజకీయ జీవితాన్ని స్మరించుకున్న పవన్**

**నేటి తరానికి ఆదర్శనీయం, ఆచరణీయం అంటూ ప్రకటన**

నేడు (జనవరి 18) ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా సినీ రంగంలో ఆయన ప్రస్థానం, రాజకీయ రంగంలో, పేదల జీవితాల్లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలను స్మరించుకుంటున్నానని పవన్ పేర్కొన్నారు.

"నటుడుగా ఆయన పేరెత్తితే ఆయన అభినయించిన పాత్రలే కళ్ల ముందు మెదులుతాయి. రాజకీయ నేతగా తలంపుకొస్తే... ప్రజలకు ఆయన అందించిన సంక్షేమ పథకాలు గుర్తుకువస్తాయి. అంతటి బలమైన ముద్ర వేసిన నందమూరి తారక రామారావు తెలుగు వారైనందుకు తెలుగు వాళ్లందరికీ గర్వకారణం. ఆ మహా పురుషుడి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను. ఆయన నట జీవితం, రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శనీయం, ఆచరణీయం" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.




## ఫిబ్రవరి 10 వ తేదీన గోపాల్ నగర్ లో ఆంజనేయస్వామి గుడి పునః నిర్మాణానికి టిడిపి నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ ఎమ్ డి. ఫిరోజ్ కి ఆహ్వాన పత్రికను అందించిన ఆలయ కమిటీ సభ్యులు..




**నంద్యాల ప్రతినిధి:- జనవరి 18 (నంది పత్రిక)** స్థానిక నంద్యాల పట్టణం గోపాల్ నగర్ లోని ఆంజనేయ స్వామి టెంపుల్ నిర్మాణం ఫిబ్రవరి 10వ తేదీన టిడిపి నంద్యాల జిల్లా కార్యదర్శి ఫిరోజ్ ను ఆంజనేయ స్వామి టెంపుల్ కమిటీ వాళ్లు ఆహ్వానించడమైనది. కమిటీ సభ్యులు శీనన్న నాగరాజు హౌసింగ్ బోర్డ్ రవి పవన్ ఆంజనేయ స్వామి దేవాలయం పూజారి 15 వార్డు టిడిపి ఇంచార్జి మేనేజర్ ఆహ్వానించడమైనది.

# తెలుగు నేలలో నవశకానికి నాంది పలికిన ఎన్టీఆర్

### తెలుగోడి ఆత్మభిమానానికి ప్రతీక "ఎన్టీఆర్

**శిరివెళ్ల:-పల్లె వెలుగు** టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందరరేగా శిరివెళ్ల మండల కేంద్రంలోని పెద్దమ్మ మోరి సమీపంలో గల ఉల్లి వెంకటసుబ్బయ్య గారి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ టిడిపి పొలిటికల్ లీడర్ మరియు నీటి సంఘం అధ్యక్షులు సూర రామ, విజయ పాల డైరీ డైరెక్టర్ సుర సుబ్బరాయుడు, నీటి సంఘం టిసి మెంబర్ కొత్తపేట జిక్రియా, కె నవీన్ కుమార్ శెట్టి తదితరులు వర్ధంతి వేడుకలలో పాల్గొన్నారు. టిడిపి వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య గారు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందరరేగా ఉల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తెలుగు రాజకీయాలతోపాటు దేశ రాజకీయాలపైన ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారన్నారు. నందమూరి తారక రామారావు సినిమాల్లో ఎవరికీ సాధ్యం కానీ రికార్డులను నెలకొల్పారని. అదే సమయంలో రాజకీయాల్లో అతి తక్కువ సమయంలో పెను సంచలనమే స ృష్టించి 13 యేళ్ల రాజకీయ జీవితంలో 4 సార్లు సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారని ఉల్లి వెంకటసుబ్బయ్య



పేర్కొన్నారు. 1983, 1984, 1985 వరుసగా మూడేళ్లు ఆంధ్ర ప్రదేశ్‌గా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందని. ఎన్టీఆర్ రావడంతో రాజకీయాల్లో సినీ నటులకు విలువ పెరిగిందన్నారు. ప్రాంతీయ పార్టీలకు దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని. తెలుగు దేశం పార్టీ అధినేతగా చైతన్య రథంపై ఆయన చేసిన యాత్రసంచలనం స ృష్టించిందన్నారు. ప్రసంగాల్లో తొలి పలుకులను ఉల్లి వెంకటసుబ్బయ్య గారు స్మరించుకున్నారు. తెలుగు జనతకు వందనం.. తెలుగు యువతకు అభివందనం.. తెలుగు మమతకు అభినందనం.. తెలుగు జాతికి శుభాభివందనం' అనే మాటలు తెలుగోడి సత్తాను జగమంతా చాటిందని గుర్తు చేస్తూ హాజరైన టిడిపి నాయకులకు కార్యకర్తలకు వివరించారు. 1982లో తెలుగు దేశం పార్టీ పేరుతో పార్టీని స్థాపించి 1983లో తెలుగు నేలపై మొట్టమొదటి కాంగ్రెసేతర సీఎంగా ఎన్నికై ఉమ్మడి ఏపీలో నవశఖానికి నాంది పలికారని ఉల్లి వెంకటసుబ్బయ్య తెలియ జేశారు

# కామ్రేడ్ టి.నరసింహయ్య ఆశయ సాధనకై కృషి చేయాలి - సిపిఎం



**నంద్యాల ప్రతినిధి. జనవరి 18 పల్లె వెలుగు** ):సిపిఎం ఉమ్మడి కర్నూలు జిల్లా ఉద్యమ నిర్మాత, నిరంతరం ప్రజాసేవకు అంకితమై ప్రజలందరికీ కూడు,గూడు, విద్య,వైద్యం అందుబాటులోకి రావాలని, పెట్టుబడుదారి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పికిలించి సోషలిస్టు రాజ్య స్థాపనకై అహర్నిశలు క ృషిచేసిన కామ్రేడ్. తెలకపల్లి నరసింహయ్య గారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ అన్నారు. సిపిఎం కార్యాలయంలో పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన తెలకపల్లి నరసింహయ్య ఆరవ వర్ధంతి సభలో సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు, జిల్లా కమిటీ సభ్యులు పుల్లా నరసింహులు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కె. మహమ్మద్ గౌస్,పార్టీ కార్యకర్తలు సత్యం, రంగడు, శ్రీనివాసులు, ఓబులేసు వీరితోపాటు మరికొంతమంది పాల్గొనడం జరిగింది. ముందుగా తెలకపల్లి నరసింహయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, సీనియర్ నాయకులు తోట మద్దులు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలకపల్లి నరసింహయ్య గారు సిపిఐ నుండి సిపిఎం పార్టీ ఏర్పడిన తర్వాత మళ్లీ సిపిఐ (ఎంఎల్) గా విడిపోయిన నాటినుండి జిల్లా మొత్తం తిరిగి ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుతూ పార్టీ అభివ ృద్ధి కోసం నిరంతరం క ృషి చేశారని కార్యకర్తలను తమ కుటుంబం లో ఒకరిగా భావించి నిరంతరం వారి కష్టాలలో పాలుపంచుకొని ముందుకు పోయేలా క ృషి చేశారని నేటి తరానికి ఆదర్శప్రాయుడిగా నిలిచి రాయలసీమ జిల్లాలో అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి ఎనలేని క ృషి చేసిన గొప్ప మహనీయుడని, జిల్లాలో అనేక రకాల ఫ్యాక్టరీలను నిర్మించి జిల్లా అభివ ృద్ధి కోసం క ృషి చేయాలని పోరాటం చేయడంతో పాటు ఆయన రైతుల సమస్యల పరిష్కారం కోసం పంట కాలువల నిర్మాణానికి, రిజర్వాయర్ల, ప్రాజెక్టుల నిర్మాణానికి ప్లాన్ చేస్తూ నిరంతరం పోరాటం చేస్తున్న నరసింహయ్య గారి క ృషికి అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తో సహా గౌరవించి ఆయన చేసిన వినతులపైన వెంటనే అధికారులు చర్యలు తీసుకునేలా రైతులకు న్యాయం జరిగేలా చూసే వారని, అంతటి మహానుభావుడు తెలకపల్లి నరసింహయ్య కలలుగన్న సోషలిస్టు రాజ్యస్థాపనకై సిపిఎం పార్టీ కార్యకర్తలందరూ క ృషి చేయాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని అన్నారు.

# విజయ పాల డైరీ చైర్మన్ పదవి ఒకే కుటుంబానికేనా

### -40 ఏళ్లుగా ఎస్సీ ఎస్టీ, బిసి లకు. మైనార్టీలకు లేరా
### -40 ఏళ్ల గా కుటుంబ పాలన లో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 18.పల్లె వెలుగు** ):నంద్యాల జిల్లాలోని విజయ డైరీలో గత 40 ఏళ్లుగా ఉన్నత వర్గాలకే కుటుంబ పాలనగా చైర్మన్ పదవి వరిస్తుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అణగారిన వర్గాలకు మొండి చెయ్యి చూపుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ఆరోపించారు.నంద్యాల పట్టణ సిపిఐ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్, సిపిఐ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ యాదవ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. కాంగ్రెస్ నంద్యాల నియోజకవర్గ బాధ్యుడు సీ. పుల్లయ్య పాల్గొన్నారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 1983లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విజయ పాల డైరీ ని స్థాపించి ఏర్పాటు చేశారని

అప్పటినుండి నేటి వరకు ఒకే కుటుంబ పాలనగా ఒకే వర్గానికి చెందిన వారికి పదవి దక్కుతుందని ఒక వర్గం గొడవ స ృష్టించడంతో డైరెక్టర్ల ఎన్నికలను వాయిదా వేయడం ఎంతవరకు సమంజసమని




ప్రశ్నించారు.భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిని డిఫాల్ట్ గా ప్రకటించినందున ఆయన వర్గీయులు ఎన్నికను అడ్డుకోవడం చూస్తుంటే భూమా విఖ్యాత్ రెడ్డి వర్సెస్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి. మాదిరిగా మారిపోయాయని వారన్నారు.జగత్ విఖ్యాత్ రెడ్డి గాని వారి మేనమామ , జగన్మోహన్ రెడ్డి గాని పాల ఉత్పత్తిదారులు కాదని కేవలం పార్టీల సపోర్టుతోనే చైర్మన్ పదవికి పోటీ పడుతున్నారని అన్నారు.విజయపాల డైరీలో అక్రమాలు చోటుచేసుకున్నాయని అధికార పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారని ఈ ఆరోపణలపై ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అలాగే గత 40 సంవత్సరాలుగా డైరీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏ ప్రభుత్వంలోనూ ఎస్సీ ఎస్సీ బీసీలకు దక్కలేదని ఇప్పటికైనా వారికి చైర్మన్ పదవి దక్కేలా ప్రభుత్వం నిర?యం తీసుకోవాలన్నారు.న్యాయశాఖ మంత్రి ఎన్.ఎండి. ఫారుక్ ఇలాఖాలోనే ఎన్నికలు వాయిదా పడ్డాయి అంటే అర్థం చేసుకోవచ్చన్నారు. ఇద్దరు మంత్రులు ఉన్న జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా మంత్రులు కలెక్టర్ జోక్యం చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని వారు కోరారు. త్వరలో అన్ని పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి విజయ పాల డైరీ ని సందర్శిస్తామని పై నాయకులు తెలిపారు

# ప్రత్యేక మొబైల్ ఆధార్ శిబిరాలు

**దొర్నిపాడు జనవరి 18 పల్లె వెలుగు న్యూస్**
దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక ఆధార్ మొబైల్ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు మరల 27 నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు ప్రభుత్వ పథకాలు సేవలను పొందేందుకు ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరి అన్నారు సచివాలయాలు ,పాఠశాలలు కాలేజీలు ,అంగన్వాడి కేంద్రాలు వెలుగు పరిధిలో పెండింగ్లో ఉన్నటువంటి ఆధార్ సర్వీస్ లను మొత్తం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు జీరో నుండి ఆరు సంవత్సరంలపిల్లలకు నూతన ఆధార్ కార్డులు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు

మొబైల్ క్యాంపు నందు ప్రతిరోజు కనీసం వంద సర్వీసులు తగ్గకుండా చేయాలన్నారు ప్రజలకు తెలియపరిచేందుకు గ్రామాలలో దండోరా రూపంలో కానీ మైకుల ద్వారా గాని సమాచారం చేరవేస్తున్నామన్నారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు



# తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**నంద్యాల ప్రతినిధి. జనవరి 18. పల్లె వెలుగు** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన దార్శనిక నాయకుడు స్వర్గీయ పద్మ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందరరేగా నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు బొమ్మల సత్రంలోని ఎంపీ నివాసం నందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి రక్తదాన శిబిరం నిర్వహించి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో నరహరి విశ్వనాథ రెడ్డి బైరెడ్డి దినేష్, గణపం పుల్లారెడ్డి, అజయ్ , సూరి , పెరుమాళ్ళ విజయ్ కుమార్ , సంజీవరెడ్డి , వార్డ్ ఇన్చార్జి శ్రీనివాస యాదవ్ ,బిఎన్ఆర్ , భగీరథ రెడ్డి, నాగేశ్వర నాయక్, శ్రీనివాస రావు, మనోజ్,కల్యాణ్ , సాయి, హర్షవర్ధన్ రెడ్డి,హేమంత్ ,తేజ తదితరులు 30 రక్తదానం చేసి ఎన్టీఆర్ కి నివాళులు అర్పించడం జరిగింది



## చిరస్మరణీయుడు నందమూరి తారక రామారావు





**మంత్రాలయం పల్లె వెలుగు (జనవరి18)** ఆంధ్రప్రదేశ్‌లో ఏడేళ్ల పాటు నాలుగు పర్యాయాలు. అతను భారతీయ సినిమా యొక్క అత్యంత ప్రభావవంతమైన నటులలో ఒకరిగా పరిగణించబడ్డాడు. అతను 300కి పైగా చిత్రాలలో నటించాడు, ప్రధానంగా తెలుగు సినిమాల్లో నటించాడు మరియు "విశ్వ విఖ్యాత నట సార్వభౌమ" (అనువాదం.?నటనలో విశ్వవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన నటుడు)గా సూచించబడ్డాడు. నేషనల్ ఆర్ట్ థియేటర్, మద్రాస్,%ఖ4ఠ% లో సహ-నిర్మాత తోడు దొంగలు (1954) మరియు సీతారామ కళ్యాణం (1960) వరకట్నం (1970) చిత్రాలకు దర్శకత్వం వహించినందుకు రామారావు మూడు జాతీయ చలనచిత్ర అవార్డులు అందుకున్నారు.1968లో, భారత ప్రభుత్వం ఆయనను భారతీయ సినిమాకి చేసిన సేవలకు గాను నాల్గవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీతో సత్కరించింది. 2013లో భారతీయ సినిమా శతాబ్ది ఉత్సవాల సందరరేగా నిర్వహించిన %జచీచీ-×దీచీ % జాతీయ పోల్‌లో రామారావు "ఆల్ టైమ్ గ్రేటెస్ట్ ఇండియన్ యాక్టర్"గా ఎన్నికయ్యారు.

# ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

### నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు

**కర్నూలు పల్లె వెలుగు** నగరంలో పారిశుద్ధ్యం లోపించకుండా పనులను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన అశోక్ నగర్, నెహ్రూ నగర్, బి.క్యాంపు, కొత్తపేట, ఎన్.ఆర్. పేట్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీలు చేశారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి తనిఖీదారులు అందుబాటులో ఉంటూ, తరచూ పనులను పరిశీలించాలని సూచించారు. పారిశుద్ధ్యానికి సంబంధించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, ముందుగానే అవసరమైన చర్యలు చేపడుతూనే ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారుడు అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వచ్చాంధ్ర - స్వచ్ఛ దివస్







**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 18 పల్లె వెలుగు**
తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ ఎన్.మౌర్య ఆధ్వర్యంలో స్వఛాఆంధ్ర - స్వఛ్ దివస్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ స్వయంగా పౌరక పట్టి అధికారులు, సిబ్బంది తో పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని అధికారులు, సిబ్బంది కమిషనర్ తో కలసి ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 2025 లోపు ఇంటింటి చెత్త సేకరణ 100 శాతం నిర్వహించేలా చేయడం, అక్టోబర్ 2025 లోపు చెత్తకుప్పలు లేకుండా చేయాలన్నదే స్వచ్చాంధ్ర - స్వచ్ దివస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. అందులో భాగంగానే మన ఇల్లు, మన ఆఫీసు, మన పరిసరాలు శుభ్రం చేస్తున్నామని అన్నారు. ఆఫీసు లో మరుగు దొడ్లు, ట్రీటెడ్ వాటర్ సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, డి.ఈ.లు, సూపరింటెండెంట్, తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛదివస్ కార్యక్రమం ద్వారా జిల్లాను పరిశుభ్రంగా ఉంచుకుందాం




## ప్రజల సహకారం, భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పల్లె వెలుగు** .....స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛదీవస్" కార్యక్రమం ద్వారా జిల్లాను పరిశుభ్రంగా ఉంచుకుందామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం గూడూరు నగర పంచాయతీ లో నిర్వహించిన "స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛదీవస్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కోడుమూరు శాసనసభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చి దిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛదీవస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు..ప్రతి నెల మూడవ శనివారం ఒక థీమ్ తో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.. ఈ రోజు "న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ట్" అన్న థీమ్ తో స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛదీవస్ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ రోజు నుండి ప్రతి నెల మూడవ శనివారం జిల్లాలో ఉన్న 484 గ్రామ పంచాయతీల్లో, నాలుగు మున్సిపాలిటీలలోని అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించుకుని, పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని, అందరి భాగస్వామ్యం, సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. నగర పంచాయతీలోని ప్రతి వార్డులో ఈ కార్యక్రమం జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇళ్లను శుభ్రంగా ఉంచుకుని, బయట చెత్త వేయడం జరుగుతూ ఉంటుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా మన బాధ్యత అని కలెక్టర్ సూచించారు.. పరిశుభ్రమైన వాతావరణం వల్ల ఆరోగ్యకరమైన జీవనం ఉంటుందని, అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించే అవకాశం ఉంటుందన్నారు..చెత్తను వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.. ఉద్యమ స్ఫూర్తితో ప్రజలు, స్వఛ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, పట్టణాలను, గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలు, అన్ని



జిల్లాలు మండలాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.. ప్రజలందరూ స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.. ఎప్పటికప్పుడు మురుగు కాలువలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఇంటిలోని తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు.. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామస్థులతో స్వఛ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు.. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అన్న క్యాంటీన్ ఆవరణంలో మొక్కలు నాటి, పాత మార్కెట్ ప్రాంతంలో ఉన్న చెత్త చెదారాన్ని ఊడ్చి శుభ్రం చేశారు..అంతకుముందు అంబేద్కర్ సర్కిల్ నుండి అన్న క్యాంటీన్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మైనార్టీ సంక్షేమ అధికారి సబీహా పర్వీన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డిపిఓ భాస్కర్, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు అస్లాం బాషా, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.






## రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎంల లక్ష్యం

**దొర్నిపాడు జనవరి 18 పల్లె వెలుగు** రాష్ట్రాన్ని గ్రామాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దాలన్నదేలక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ నులుస్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు ,ఈ సందర్భంగా ఎంపీడీవో సావిత్రి మాట్లాడుతూ జనవరి 18 తేదీన న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ థీమ్ కింద వివిధ స్వఛ్ఛ కార్యక్రమాలను అధికారులతో ప్రజలతో చేపట్టమన్నారు ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమం ఉంటుందన్నారు అధికారులకు మూడవశనివారం రోజు సెలవు కానీ అనుమతులు కానీ ఉండమన్నారు ,వాటిని అతిక్రమించితే జిల్లా కలెక్టర్ వారికి తగు చర్యలు నిమిత్తం రిపోర్టు పంపడం జరుగుతుందని ఆమె అన్నారు మండల కేంద్రమైన దొర్నిపాడు సంత మార్కెట్ నందు అదే విధంగా ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయాల ఆవరణ యందు ఉన్న అపరిశుభ్రతను తొలగించడం జరిగిందన్నారు అనంతరం గ్రామంలోని పురవీధుల గుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అంటూర్యాలీ నిర్వహించినట్లు ఆమెతెలిపారు మండలంలోని అన్ని గ్రామాలలో స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమాలను చేపట్టామన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్ర ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి జడ్పిటిసి శకుంతల రెడ్డి పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు సిబ్బంది కార్యదర్శి పాల్గొన్నారు



## మాన సిక అనారోగ్యం ఉన్న వ్యక్తుల మరియు పిల్లల స్నేహ పూర్వక న్యాయ సేవల పై న్యాయవాదులకు, ప్యారా లీగల్ వాలంటీర్ శిక్షణ కార్యక్రమము



**కర్నూలు పల్లె వెలుగు** ......గౌరవ నల్సా పథకములపై న్యాయ సేవల సభ్యులకు ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్:గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు శనివారం అనగా 18-1-2025 ఉమ్మడి కర్నూలు మరియు నంద్యాల జిల్లాల ప్యానెల్ న్యాయవాదులకు మరియు ప్యారా లీగల్ వాలంటీర్లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ భవనం లో శిక్షణను జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అధ్యక్షులు జి.కభర్ది ప్రారంభించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాది కార సంస్థ అధ్యక్షులు గౌరవ జి.కభర్ది మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024: జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 ను ప్రజలకోసం ప్రవేశపెట్టారని తెలియజేశారు. తదనంతరము జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ ఏం.వెంకట హరినాథ్ గారు స్పెషల్ జోనల్ పోలీస్ యూనిట్, సపోర్ట్ పర్సన్స్ గార్డియన్ మరియు వార్డ్ యాక్ట్, బాలల మరియు కౌమార లేబర్ చట్టం 1986, బాలల హక్కుల పరిరక్షణ చట్టం 2005, పిల్లల నిషేధ వివాహ చట్టం 2006 బాల్య న్యాయ చట్టం 2015 ఉచిత మరియు నిర్బంధ విద్య కోసం పిల్లల హక్కు చట్టం 2009 లైంగిక నేరాల నుంచి పిల్లల సంరక్షణ చట్టం 2012 పిల్లల కోసం జాతీయ విధానం 2013 మిషన్ వాత్సల్య పథకం 2022 మోడల్ పోస్టర్ కేర్ మార్గదర్శకాలు 2024 పథకం కింద చర్యలు, సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలకు న్యాయ సేవలు న్యాయ సేవలు ప్రదాతలు మరియు సంస్థల బాధ్యతలు మొదలుగు వాటి పై కర్నూలు, నంద్యాల జిల్లాల న్యాయవాదులు, ప్యారా లీగల్ వాలంటీర్స్ కు శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్.మనోహర మరియు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.శివరామచంద్ర రావు, చైల్డ్ వెలేఫేర్ కమిటి మెంబర్ కె. వెంకట రామనయ్య, అసిస్టెంట్ చైల్డ్ వెలేఫేర్ ఆఫీసర్ రేవతి జ్యోష? తదితరులు పాల్గొన్నారు



## పరిసరాల పరిశుభ్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

### నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు
### అట్టహాసంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం
### పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజల సహకారం అవసరం

**కర్నూలు పల్లె వెలుగు**
నగరంలో స్వఛతేను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం సి.క్యాంపు కూడలిలో నగరపాలక సంస్థ అధ్వర్యంలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్‌తో పాటు పోలీసు రెండోవ బెటాలియన్ డిఎస్పీ మాహాబూబ్ బాష, పర్యావరణ నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిశోర్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా సి.క్యాంపు కూడలిలో మానవహారం నిర్వహించి, అందరిచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వ్యాపారులకు అవగాహన కల్పించారు. అలాగే బి.క్యాంపు పాకెట్ పార్కులో స్వఛతే పనులు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నగరంలో ప్రతి నెలా మూడోవ శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగర వ్యాప్తంగా అన్ని సానిటరీ డివిజన్లలో శనివారం అట్టహాసంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను నిర్వహించినట్లు వెల్లడించారు. వ్యాపారులు తమ దుకాణాల వద్ద తప్పనిసరిగా చెత్తా కుండీలను ఏర్పాటు చేయాలని సూచించారు. నగరంలో 100% శాతం ఇంటింటి చెత్తా సేకరణ జరుగుతుందని, ప్రజలు ఎక్కడపడితే అక్కడ ఇంటి చెత్తా వేయకుండా, నగరపాలక వాహనాలకే అప్పగించాలని పేర్కొన్నారు. చెత్తా కుప్పలు లేని నగరంగా తీర్చిదిద్దేందుకు, స్వచ్ఛ కర్నూలు సాధనకు నగర ప్రజలంతా సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, పారిశుధ్య తనిఖీదారులు అనిల్ కుమార్, హుస్సేన్, ఆర్.రాజు, రమేష్, వలి, మునిస్వామి, లోకేష్, ఆంజనేయులు గౌడ్, మల్లికార్జున, శానిటేషన్ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు



# తూతూ మంత్రంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల మరియు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కు తనిఖీ





## ఆసుపత్రి వైద్యులు ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు వైద్యులు పని వేళల్లో కచ్చితంగా ఆసుపత్రులో ఉండాలి

**కర్నూలు పల్లె వెలుగు** .....ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష? బాబు ఐఏఎస్, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు ఎపి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (అడిషనల్) డీఎంఈ డా.వెంకటేశ్వరరావు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో పూర్తిస్తాయిలో వైద్య సేవలు అమలు అయ్యేవిధంగాచూడాలన్నారు. హెచ్వోడీలతో సమావేశం నిర్వహించారు అత్యవసర విభాగానికి సీఎంవోలతోపాటు మిగతా సిబ్బందిని కేటాయించాలని అన్నారు.

ఆసుపత్రి వైద్యులు ఉదయం 9 నుండి సాయంత్రం 4 వరకు వైద్యులు పని వేళల్లో కచ్చితంగా ఆసుపత్రులో ఉండాలన్నారు. స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రి సత్వర ప్రారంభనానికి అన్ని విభాగాధిపతులతో సమావేశమయ్యి ఫిబ్రవరి మొదటి వారంలో అన్ని హంగులతో ప్రారంభించడానికి క్యాన్సర్ నివారణ మరియు దిశా నిర్దేశం ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఆసుపత్రికి అవసరమైన ఆక్సిజన్, సివిల్, పరికరాలు మరియు వైద్య అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఆసుపత్రికి అత్యవసరమైన సహకారములు మరియు వైద్య పరికరాలకై సత్వర ఆదేశాలకు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమానికి వైద్య కళాశాల ప్రిన్సిపల్, డా.చిట్టి నరసమ్మ, %=జు౧% సూపరింటెండెంట్, డా.పృధ్వి వెంకటేష్, డిప్యూటీ సూపరింటెండెంట్, డా.సీతారామయ్య, డా.శ్రీరాములు, సీఎస్ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, డా. హేమనలిని, అడ్మినిస్ట్రేటర్,పి.సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నాగాంజన్, డా.కిరణ్ కుమార్, పలు విభాగపు వైద్యులు, డా.రామ్ శివ నాయక్, డా.ఇక్బాల్ హుస్సేన్, డా.శ్రీనివాసులు, డా.మాధవి శ్యామల, డా.లక్ష్మీ బయి, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ, శివకుమార్, ఆసుపత్రి ఎడి, రమేష్ బాబు మరియు కేఎంసి ఎడి, అనిల్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు, తెలిపారు



## ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమం

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ .శాంతికళ



**కర్నూలు పల్లె వెలుగు** .... జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి కార్యాలయం కర్నూలు నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ %ఠా%.శాంతికళ ఆద్వర్యంలో స్వచ్చ ఆంధ్ర – స్వచ్చత దివస్ కార్యక్రమం లో భాగంగా కార్యాలయ పరిసరాలను పరిశుబ్రం చేయించడం జరిగినది. ఈ సందందరరేగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్చ భారత్ మిషన్ లో బాగంగా ప్రతి నెలా మూడవ శనివారాన్ని “స్వచ్చత దివస్” గా పరిగణిస్తూ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు హెల్త్ అండ్ వేల్నేస్స్ సెంటర్స్ నందు ఈ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తదుపరి స్వచ్చ ఆంధ్ర – స్వచ్చ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో %ణ×ూ% డాక్టర్ నాగప్రసాద్ , కార్యాలయ పరిపాలన అధికారి అరుణ , %=దీూఖ్రూ% శైలేష్ కుమార్ , డెమో శ్రీనివాసులు , %ూూ% హేమసుందరం , %ఞూఎచీూ% అన్నపూర?మ్మ , డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి , %ూమీూ% చంద్రసేకర్ , డిస్ట్రిక్ట్ ఎపిడమాలజిస్ట్ వేణుగోపాల్ , డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పద్మావతి మరియు కార్యాలయ సిబరేది పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్







## -ఎన్టీఆర్ 29 వ వర్ధంతి సందర్భంగా పేదలకు ఉచిత వైద్య శిబిరం, బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 18 పల్లె వెలుగు** ):నంద్యాలలో ఎన్టీఆర్ కాంప్లెక్స్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక నందమూరి తారక రామారావు అని, గల్లి నుంచి ఢిల్లీ దాకా తెలుగువారి సత్తా చాటారంటూ ఎన్టీఆర్ని కొనియాడారు. నంద్యాల శ్రీనివాస్ సెంటర్ ఎన్టీఆర్ కాంప్లెక్స్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , ఏపీ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి , దూదేకుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , కలరాధన అధ్యక్షులు డాక్టర్ రవి కృష? .ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ చరిత మరువని నటనా కౌశలం.. తెలుగు వారిపై మమకారంతో టిడిపి పార్టీని స్థాపించిన ఎనిమిది నెలల్లోనే అధికార కైవసం చేసుకున్న గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు .. ఇలా మాట్లాడుకుంటే సూరేణకు వచ్చే ఒకే ఒక పేరు నందమూరి తారక రామారావు అని అన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ప్రారంభించిన రూ.2 లకే కిలో బియ్యం పథకం ఎంతో మేలైనది, ఎందరికో అనుసరణీయమైంది” అని చెప్పారు. ఢిల్లీ రాజకీయాల్లో గుర్తింపునకు నోచుకోక, తెలుగు జాతి ఖ్యాతి మసకబారుతున్న తరుణంలో తెలుగువారి ‘ఆత్మ గౌరవం’ అనే నినాదంతో ఎన్నికల బరిలో ఎన్టీఆర్ నిలిచారని గుర్తు చేశారు. పార్టీ పెట్టిన ఎనిమిది నెలల్లోనే అజేయమైన విజయాన్ని అందుకుని, తెలుగువారి సత్తాను ఢిల్లీ దాకా చాటారని కీర్తించారు. అటు సినిమా, ఇటు రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసిన ఎన్టీఆర్.. తెలుగు బిడ్డగా జన్మించడం తెలుగువారందరికీ గర్వకారణమని అన్నారు. ఎన్టీ రామారావు అందించిన ప్రజాహిత పరిపాలన దక్షతే నేటి యువతకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. రాజకీయ నేతగా ప్రత్యేకత చాటుకున్న ఎన్.టి.రామారావు ఏళ్లు గడుస్తున్న తెలుగు వారి గుండెల్లో తన స్థానాన్ని పదులపరుచుకున్నారని చెప్పారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఉచిత వైద్య శిబిరాన్ని మరియు బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారుఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు , మాజీ కౌన్సిలర్లు నాయకులు , కార్యకర్తలు , అభిమానులు , నందమూరి , బాలకృష? అభిమానులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఉమ్రా యాత్ర ముగించుకుని వచ్చిన మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చాన్ని అందజేసిన.. నంద్యాల మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మండ్ల గుర్రప్ప...



**నంద్యాల ప్రతినిధి :-జనవరి 18 పల్లె వెలుగు** ఉమ్రా యాత్ర ముగించుకొని హైదరాబాదుకు నివాసానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మంత్రులు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు ఎన్ ఎండి ఫరూక్ సార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది!!!మీ మండ్ల గురప్ప కాంట్రాక్టర్ నంద్యాల మండల టిడిపి ప్రధాన కార్యదర్శి.

## ఎం.పి కార్యాలయంలో ఘనంగా ఎన్.టి.ఆర్ వర్ధంతి వేడుకలు

### ఎన్.టి.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు** ....తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు 29 వ వర్ధంతి వేడుకలను కర్నూలు ఎం.పి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు... ఎన్టీఆర్ వర్ధంతి సందరరేగా ఆయన చిత్రపటానికి ఎం.పి బస్తిపాటి నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ సంధరరేగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకుడు ఎన్. టి.రామారావు కి భారతరత్న ఇవ్వాలని కోరారు.. పార్టీ స్థాపించి కేవలం 9 నెలలలోనే అధికారం చేపట్టిన ఘనత ఎన్. టి.ఆర్ కే దక్కతుందన్నారు.. ఎన్. టి.ఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో రూ. 2కి కిలో బియ్యం, గృహ పథకం, ఫించన్లు, ఉచిత కరెంటు, ఆస్తిలో స్త్రీ పురుషులకు సమాన హక్కు లాంటి ఎన్నో పథకాలు తీసుకొచ్చి పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేశారన్నారు..నాడు అన్న నందమూరి తారకరామారావు బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా పెద్ద పీట వెయ్యడంతోనే బీ.సి సామాజిక వర్గానికి చెందిన తాను నేడు ఎం.పి గా ఉన్నానన్నారు.. ఎన్.టి.ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నారని ఎం.పి నాగరాజు తెలిపారు...అంతకు ముందు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్.టి.ఆర్ వర్ధంతి వేడుకల్లో ఎం.పి నాగరాజు పాల్గొన్నారు..



## రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకే స్వఛ్ఛాంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమం..



**కర్నూలు నంది పత్రిక**.......ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమం చేపడుతోందని కర్నూలు స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి కళ్యాణి అన్నారు.. జిల్లాలోని కర్నూలు మరియు కల్లూరు మరియు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్వఛ్ఛఆంధ్ర స్వఛ్ఛదివస్ కార్యక్రమంలో డిస్టిక్ రిజిస్టర్ చెన్నకేశవరెడ్డి పాల్గొన్న రు.ఆయన, ఆవరణంలో పరిసరాలను శుభ్రం చేశారు..ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ అందరు తమ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు...



# రైతుబిడ్డకు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ న్యూ ఢిల్లీ లో 29వ ర్యాంక్



-అభినందనలు తెలిపిన రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు

### మేకల. లింగస్వామి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 18 . పల్లె వెలుగు** ):నంద్యాల మండల పరిధిలోని చాబోలు గ్రామానికి చెందిన రైతు కడియం జనార్ధన్, మాణిక్యమ్మల మూడో సంతానం విజ్ఞాన్ తరుణ్ కు న్యూరో డి. ఎం ఫిజీషియన్ కోర్సులో ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ – న్యూఢిల్లీ నందు అల్ ఇండియా స్థాయి లో 29 వ ర్యాంక్ సాధించారు. గ్రామస్థాయి నుంచి వెళ్లి జాతీయస్థాయిలో గ్రామానికి మంచి పేరు తీసుకురావడం పట్ల గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలతోపాటు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు మేకల. లింగస్వామి తదితరులు అభినందించారు.విజ్ఞాన్ తరుణ్ ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు శ్రీ నవ చైతన్య స్కూల్ ఎన్జీవోస్ కాలనీ(565 మార్కులు), విజయవాడలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్(956 మార్కులు), కర్నూల్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్, ఎండీ జెనరల్ మెడిసిన్ లో విద్యా న భ్యసించారు. ప్రస్తుతం ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ – న్యూఢిల్లీ నందు న్యూరాలజీ కోర్స్ లో 29వ ర్యాంకు సాధించడం సంతోషకరమని అభినందనలు తెలిపారు.లికుటుంబ నేపథ్యం:రైతు కుటుంబమైన కడియం జనార్ధన్, మాణిక్యం లకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతురులు. పెద్ద కుమారుడు వినోద్ కుమార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ నంద్యాల నందు డిప్యూటీ మేనేజర్ గా పని చేయుచున్నారు. మూడవ కుమారుడే ఈ విజ్ఞాన్ తరుణ్. ఇద్దరు కూతుర్లు రైతు కుటుంబం నుంచి వచ్చిన విజ్ఞాన్ తరుణ్ సాధించిన విజయం పట్ల కుటుంబ సభ్యులు బంధువులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# మధు సుదర్శన్ రాజేశ్వరి లను వెంటనే సస్పెండ్ చేయాలి

**నంద్యాల ప్రతినిధి. జనవరి 18 . పల్లె వెలుగు** ):బేతంచెర్ల పట్టణం వెలుగు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏపిఎం మధు సుదర్శన్ గౌడ్ మరియు సిసి రాజేశ్వరి లను వెంటనే సస్పెండ్ చేసి ఆరెస్ట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్దర్శులు వి. యేసు రత్నం ఏ.నాగరాజు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వి. బాలవెంకట్ లు డిమాండ్ చేశారు. శనివారం సి ఐ టి యు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్ఎస్. రంగాపురం గ్రామంలో పొదుపు సంఘాల బుక్ కీపర్ గా (వివోఏ గా) విధులు నిర్వహిస్తున్న లక్ష్మిని వెలుగు ఏపీఎం మధు సుదర్శన్ గౌడ్, సీసీ రాజేశ్వరి అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఉన్న ఫలంగా ఉద్యోగం నుండి తొలగించడం జరిగిందన్నారు.ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్న ఆమెకు ఏ తప్పు లేకపోయినా రాజకీయ కారణాలతో ఉన్నపలంగా ఉద్యోగం నుండి తొలగించడం తో ముందు ముందు కుటుంబాన్ని ఏ విధంగా పోషించుకోవాలో తెలియక తీవ్ర మానసిక ఒత్తిడికి, భయాందోళనకు గురి అయిన ఆమె నిన్నటి దినం విష ద్రావణాన్ని త్రాగి ఆత్మహత్యా యత్నం చేసిందన్నారు. ఇప్పటికీ ఆమె ప్రాణాపాయ స్థితిలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతుందన్నారు. వాస్తవానికి వివోఏ లను తొలగించే అధికారం అధికారులకు ఉండదని గ్రామైక్య సంఘం సమావేశంలో తొలగింపుకు ఒప్పుకుంటూ సభ్యులు చేసే మెజార్టీ తీర్మాణము తప్పనిసరి అని వారు అన్నారు.అధికార పార్టీ నాయకుల ప్రాపకం కోసం అధికారులు ఇవేవీ పట్టించు కోవడం లేదన్నారు. కూటమి ప్రభుత్వ గెలుపు చిరు ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని ఒక వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మా ప్రభుత్వం లక్షల ఉద్యోగాలు కల్పిస్తుందని రోజు ఆరాటేంగా ప్రకటనలు గుప్పిస్తూ ఉంటారని అయితే క్రింది స్థాయిలో ఆ పరిస్థితులు లేవని ఉద్యోగ అవకాశాలు ఉన్నచోట కాకుండా ఉన్న ఉద్యోగులను తొలగించి తమ వారిని ఎక్కించుకునే కార్యక్రమాలతో స్థానిక నాయకుల రాజకీయ చదరంగంలో చిరు ఉద్యోగులు బలిపశువులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నత విలువలతో మచ్చలేని నాయ కుడుగా ఈ రాష్ట్రానికి మంచి పరిపాలన అందించిన మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి తనయుడిగా ఆ కుటుంబం పై ఉన్న అభిమానంతో డోన్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే గా కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగిందని ఇటువంటి ఘటనలతో ఆ కుటుంబంపై ప్రజలలో వ్యతిరేకత పెరుగుతుందన్నారు. ఇటీవల కాలంలో కొత్త బురుజు వివోఏ వెంకటరామిరెడ్డి ఘటన మరువకమునుపే ఇటువంటి ఘటనలు పదేపదే పునరావృతం కావడం బాధాకరమని ఇప్పటికే ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయని ఇప్పటికైనా చిరు ఉద్యోగులపై రాజకీయ వేధింపులు ఆపాలని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి వెంటనే అరెస్టు చయాలని బాదిత కుటుంబానికి న్యాయం చేయాలని లేకపోతే సీఐటీయూ ఆధ్వవర్యంలో అదోళన చేపడతామని అన్నారు .




# వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భక్త జన సందోహం





**రుద్రవరం ప్రతినిధి జనవరి 18 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా రుద్రవరం మండలం, కొండమాయపల్లి పంచాయతీ వెలగలపల్లి గ్రామ పొలిమేరలో వెలిసినటువంటి శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపీశర్మ,శివ స్వామి భక్తుల చేత గోవింద నామస్మరణ, సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. దేవస్థానం అధ్యక్షులు సింగతల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయమునకు వారం వారం భక్తుల రద్దీ పెరుగుతుందని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్యూ లైన్లను ఏర్పాటు చేశామని, కుంకుమార్చన కార్యక్రమమునకు అన్ని వసతులు కల్పించామని, దేవస్థానానికి వచ్చిన భక్తులకు మంచినీటి వసతి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, తీర్థ ప్రసాదములు అందరికీ అందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు, కోశాధికారి కానాల నరసింహులు, కమిటీ మెంబర్లు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఈనెల 25 వ తేదీ దివ్యాంగుల క్రీడా పోటీలు

### -ఎన్జీవోస్ కాలనీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో.




**నంద్యాల ప్రతినిధి. జనవరి 18 పల్లె వెలుగు** ఆంధ్రప్రదేశ్ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహణలో ఈనెల 25 వ తేదీ, శనివారం స్థానిక ఎన్జీవోస్ కాలనీలో ఉన్న శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో నంద్యాల ప్రాంత దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుంది.శనివారం స్థానిక దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి క ృష?, ఎం.పీ.వి.రమణయ్య వివరాలు తెలియజేశారు.ఈ పోటీలలో ఎంపికైన వారు ఈనెల 30 వ తేదీ గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలలో పాల్గొంటారు. ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడా పోటీలలో 100, 200,400, 1500 మీటర్ల పరుగు పందాలు, హై జంప్, లాంగ్ జంప్, జావలిన్, షాట్ పుట్, త్రో బాల్, డిస్కస్ త్రో అంశాలలో పోటీలు నిర్వహిస్తారు. శారీరక, మానసిక, కంటి చూపు దివ్యాంగులు, మరుగుజ్జు దివ్యాంగులు ఈ పోటీలలో పాల్గొనవచ్చు. వివిధ వైకల్య క్యాటగిరిలలో ఈ పోటీలు ఉంటాయి. నంద్యాల జిల్లాలో ఉన్న ఆసక్తిగల దివ్యాంగ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనవలసిందిగా సాదరంగా ఆహ్వానిస్తున్నాం. ఎటువంటి ఎంట్రీ ఫీజు చెల్లించవలసిన అవసరం లేదు. ఎంపికైన వారిని పారా స్పోర్ట్స్ సంఘం తరపున పంపించడం జరుగుతుంది. పాత్రికేయ సమావేశంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్, సంయుక్త కార్యదర్శి మధు కుమార్, కోశాధికారి ఆలా మధు, కార్యవర్గ సభ్యులు వెంకటరావు, కళ్యాణి, వీరభరతుడు పాల్గొన్నారు

## సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కును లబ్ధిదారుడికి అందజేసిన ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు** ......రాష్ట్రంలో ని పేద ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పాటుపడుతుందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. గోనెగండ్ల మండలం వేముగొడు గ్రామానికి చెందిన బొజ్జన్న కి సీ.ఎం.రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన రూ.1,00,218 చెక్కును ఎం.పి తన కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు...ఈ సందరరేగా లబ్ధిదారుడు బొజ్జన్న మరియు కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు , ఎం.పి నాగరాజు కి క ృతజ్ఞత లు తెలిపారు..అనంతరం ఎం.పి మాట్లాడుతూ వివిధ ఆరోగ్య సమస్యలు తో ఆసుపత్రుల పాలైన వారిని ఆదుకోవాలన్న సంకల్పంతో సీ.ఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారన్న ఆయన.. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీ.ఎం.ఆర్.ఎఫ్ ను అందజేస్తుందన్నారు..

## నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జావలి

**నంద్యాల క్రైమ్ .జనవరి 18. పల్లె వెలుగు ..**:నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీగా స్వీకరించిన జావలి ఐపీఎస్ బాధ్యతలు శనివారం స్వీకరించారు.ఈ సందరరేగా మీడియాతో వారు మాట్లాడుతూ 2022 బ్యాచ్ ఐపీఎస్,నాకిది ఫస్ట్ సబ్ డివిజన్ అని నంద్యాల జిల్లాకు రావడం నాకు చాలా సంతోషంగా ఉంది అన్నారు.ఎస్డిపిఓగా నా పరిధిలో నేను లా అండ్ ఆర్డర్ ను అలాగే క్రైమ్ కంట్రోల్ కి నేను కృషి చేస్తాను అన్నారు.ఒక ఉమెన్ ఆఫీసర్ గా మహిళల సేఫ్టీ అనేది కూడా నాకొక కీ ప్రియారిటీగా ఉంటాదన్నారు.

అలాగే ప్రజలు ఎప్పుడైనా సరే వారికి ఏ సమస్య వచ్చినా వాళ్ళు సంప్రదించవచ్చని అన్నారు.మా నుంచి క్విక్ గా,ప్రాంప్ట్ గా రెస్పాన్స్ ఉండేలాగా చూసుకునే బాధ్యత నాది.అట్లాగే మీడియా వారు గానీ,ప్రజలు గానీ మీకెటువంటి సమాచారం క్రైమ్ గురించి తెలిసినా మాకు సమాచారం అందించాల్సిందిగా కోరారు.అట్లాగే మీడియా వారితో మాట్లాడుతూ మీకు ప్రజలను అవేర్నెస్ చేయడంలో మీది ముఖ్యమైన రోల్ కాబట్టి ఆ రకంగా కుడా మీరు మాకు మీ సహాయ సహకారాలు అందించాలన్నారు.



# మాయమై పోతున్నడమ్మో మనిషన్న వాడు ...

**కాశీ (వారణాసి) ప్రతినిధి :-జనవరి 18 పల్లె వెలుగు** కాశీలో అంటే వారణాసిలో ఆస్తి కోసం దురాశతో, కొడుకు మరియు కుమార్తె తమ తండ్రిని మరణశయ్యపై విడిచిపెట్టారు. 80 ఏళ్ల వయసులో ఆయన గత శనివారం మరణించారు.కొడుకు, కూతురు తండ్రి అంత్యక్రియలకు కూడా రాలేదు. వారణాసి నివాసి అయిన ప్రముఖ రచయిత %వాచీ% ఖండేల్వాల్ (శ్రీనాథ్ ఖండేల్వాల్) గురించి మాట్లాడుతున్నాము, అతను తన జీవితాన్ని అనాథ శరణాలయంలో గడపవలసి వచ్చింది. శ్రీనాథ్ ఖండేల్వాల్ మార్చి 2024 నుండి కాశీ లెప్రసీ సేవా సంఘ్ వ ృద్ధాశ్రమంలో నివసిస్తున్నారు. అతని కుటుంబం అతని నుండి వేరు చేయబడింది మరియు అతని రూ. 80 కోట్ల ఆస్తి నుండి అతను తొలగించబడ్డాడు. ఖండేల్వాల్ 400 కంటే ఎక్కువ పుస్తకాలు రాశారు. అతని పుస్తకాలు ఫ్లిప్‌కార్ట్ మరియు అమెజాన్‌లో కూడా అందుబాటులో ఉన్నాయి. ఆత్మీయులు ఉన్నప్పటికీ, అపరిచిత వ్యక్తులు విడిచిపెట్టిన వ్యక్తిలా అంత్యక్రియలు నిర్వహించారు. ఖండేల్వాల్ మరణం గురించి ఆసుపత్రి నుండి సమాచారం అందుకున్న తరువాత, అమన్ కబీర్ మరియు అతని స్నేహితులు అతని అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబ సభ్యులకు తెలిపే ప్రయత్నం చేసినా ఎవరూ వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. పెద్ద వ్యాపారి అయిన కొడుకు రావడానికి నిరాకరించగా, కూతురు ఫోన్ చేసినా స్పందించలేదు. కూతురు సుప్రీంకోర్టులో న్యాయవాది. అల్లుడు కూడా సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నాడు.

**80 కోట్ల ఆస్తి, కానీ ఇల్లు లేదు**

ఒక మీడియా ఇంటర్వ్యూలో, ఖండేల్వాల్ తన వద్ద 80 కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయని చెప్పాడు, అయితే అతని కొడుకు మరియు కుమార్తె అతన్ని ఇంటి నుండి గెంటేశారు. "ఇల్లు, పెళ్ళి, కొడుకు అంతా గతం.. ఇప్పుడు వాళ్ళు నా జీవితంలో భాగం కాదు" అన్నాడు.

**కొడుకు చెప్పాడు- మ ృత దేహాన్ని బయటకు విసిరేయండి**

కొంతకాల క్రితం మీడియాతో మాట్లాడిన ఖండేల్‌వాల్ బరువెక్కిన హ ృదయంతో మాట్లాడుతూ.. మేం అనారోగ్యం పాలైనప్పుడు.. అతడి మ ృతదేహాన్ని బయటకు విసిరేయమని మా పిల్లలు చెప్పారు. ఇదంతా వింటుంటే బాధగా ఉంది. అత్యంత అసంత ృప్తిగా ఉన్నారు. ఈ కారణంగా అతను వ ృద్ధాశ్రమానికి వచ్చాడు. పిల్లల ఉదాసీనత వారిని నిరాశ్రయులను చేసింది.

**ఖండేల్వాల్ పరిచయం**

కాశీలో పుట్టి, 10వ తరగతి ఫెయిల్‌బీ ఆన్‌లైన్‌లో వందలాది పుస్తకాలు ఖండేల్‌వాల్‌కి 80 సంవత్సరాలు. బానిస భారతదేశంలో జన్మించిన ఖండేల్వాల్ 15 సంవత్సరాల వయస్సులో కలం పట్టాడు. శ్రీనాథ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ– నేను 10వ తరగతిలో ఫెయిల్ అయ్యాను మరియు 15 సంవత్సరాల వయస్సు నుండి పుస్తకాలు రాస్తున్నాను. చాలా పుస్తకాలు ఇతర పుస్తకాలు మరియు పురాణాల అనువాదాలు. నేను ఇందులో నిపుణుడిని. ఇప్పటికి 400 పుస్తకాలు రాశాను. ఇందులో చాలా పురాణాలు కూడా ఉన్నాయి. శివపురాణం యొక్క 5 సంపుటాలు ఆన్‌లైన్‌లో ఉన్నాయి. దీని ధర 6 వేల కంటే ఎక్కువ.

**మత్స్య పురాణం 3000 పేజీలలో వ్రాయబడింది**

ఒక ఇంటర్వ్యూలో, ఖండేల్వాల్ అతను ఎన్ని పుస్తకాలు రాశాడో, నేను ఏవి చెప్పాలి? మత్స్య పురాణం 3000 పేజీలతో వ్రాయబడింది. ఇది కాకుండా శివపురాణం, పద్మ పురాణాలు రచించారు. హిందీ, సంస్క ృతే కాకుండా అస్సామీ, బెంగాలీ భాషల్లో కూడా రాశారు. ప్రస్తుతం నేను నరసింహ పురాణాన్ని హిందీలోకి అనువదిస్తున్నాను. అది కూడా త్వరలో ప్రచురించబడుతుంది. అతని ఈ కోరిక నెరవేరలేదు.




వాట్సాప్ లో వచ్చిన ఈ సందేశం చదవగానే హ ృదయం బరువెక్కింది, ఎటు పోతున్నాం మనం, పిల్లలకు ఏమి నేర్పిస్తున్నాం, బంధాల విలువల్ని తెలియజేస్తున్నామా, తాము ఎంతో కష్టపడి స్వయంగా సంపాదించించిన ఆస్తుల కోసం కోర్టుల చుట్టూ తిప్పే పిల్లలు, కనీసం ఒక్కపూట వాళ్ళు తినే అర ముద్ద అన్నం పెట్టడానికి ఏడుస్తున్నారు, వ ృద్ధాశ్రమాలలో, అనాధాశ్రమాలలో వదిలేసి కాదు కాదు వదిలించుకుని చేతులు దుపిలేసుకుని కనీసం చివరి సంస్కారాలు కూడా చేయనివారు పిల్లలేనా, పుట్ట లోని చెదలు పుట్టవా గిట్టవా అన్న చెందాన ఉన్నారు, ఏ బ్రతుకులు మీవి ఛీ ...

# సీఎంకు వీడ్కోలు పలికిన మంత్రులు



**కడప చీఫ్ బ్యూరో జనవరి 18 పల్లె వెలుగు** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకరోజు జిల్లా పర్యటనను ముగించుకుని శనివారం సాయంత్రం మైదుకూరు హెలిప్యాడ్ నుండి కడప విమనాశ్రయమునకు బయలుదేరిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంచార్జి మంత్రి సవిత, ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, కర్నూల్, కడప రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ ఎస్పీ విద్యా సాగర్ నాయుడు, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జేసి అదితి సింగ్, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి వాసు ( శ్రీనివాస్ రెడ్డి) తదితరులు ముఖ్యమంత్రికి ఘన వీడ్కోలు పలికారు.

# సీఎం చంద్రబాబు నాయుడు కు ఘన స్వాగతం





**కడప చీఫ్ బ్యూరో జనవరి 18 పల్లె వెలుగు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకరోజు పర్యటన సందరరేగా మధ్యాహ్నం 12.27 గంటలకు కడప విమానాశ్రయం నుండి బయలు దేరి 12.41 గంటలకు మైదుకూరు హెలీప్యాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులి ఇంచార్జి మంత్రి సవిత, ఎమ్మెల్సీ రామ్ భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, కర్నూల్, కడప రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ ఎస్పీ విద్యా సాగర్ నాయుడు, జేసి అదితి సింగ్, స్వఛ్ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పగారి వాసు ( శ్రీనివాస్ రెడ్డి), బద్వేల్ టీడీపీ ఇంచార్జి రితీష్ రెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జి భూపెష్ రెడ్డి, పులివెందుల మాజీ ఎమ్మెల్యే టీడీపీ నాయకుడుల్ బి.టెక్ రవి (రవీంద్రనాథ్ రెడ్డి), బద్వేల్ మాజీ ఎమ్మెల్యే %డ% టీడీపీ నాయకురాలు విజయమ్మ, కమలాపురం మాజీ ఎమ్మెల్సీ పుట్టా నరసింహా రెడ్డి, తదితరులు ముఖ్యమంత్రికి సాదరంగా ఘన స్వాగతం పలికారు.

ఆహ్వానం పలికిన వారిని పేరుపేరునా ఆత్మీయంగా పలకరించిన ముఖ్యమంత్రి

అనంతరం హెలిప్యాడ్ నుంచి వాహనంలో మైదుకూరు నందు జరిగే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బయలుదేరి వెళ్లిన ముఖ్యమంత్రి









# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్ టిఆర్.



**బేతంచెర్ల జనవరి 18( పల్లె వెలుగు** నట రత్న పద్మశ్రీ నందమూరి తారక రామా రావు 29 వ వర్ధంతిని పురస్కరించుకొని, బేతంచెర్ల పట్టణము,మరియు గ్రామాలలో ఆయన వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సినిమా చరిత్రలో సాటిలేని నటరత్న, నటనా సార్వాభౌముడుగా డాక్టర్ ఎన్ టి ఆర్ అప్పటికి, ఇప్పటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానటుడు, మరియు తెలుగు దేశం పార్టీని స్థాపించి, పేదలకు శాశ్వత గ ృహాలు, కిలో 2 రూపాయలకే బియ్యం,తన పరిపాలనలలో మహిళకు ఆస్తిలో హక్కు, ప్రజల వద్దకుపాలన వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు.ఈ వర్ధంతి కార్యక్రమం డోన్ ఎంఎల్ఎకోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి తనయుడు, కోట్ల రాఘవేంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అలాగే బేతంచెర్ల మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య కూడా, ఈ రక్త దాన శిబిరంనకువెళ్లి,బేతంచెర్ల మండలంఆర్.ఎస్.రంగాపురం నివాసి, నంద్యాల జిల్లా టిడిపి ఎస్సి సెల్ అధికార ప్రతినిధి లొడ్డ శేఖర్, డోన్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన, రక్తదాన శిబిరంనందు,బేతంచెర్లమండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో లొడ్డ శేఖర్ రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో లొడ్డ రామమద్దయ్య, నల్లారెడ్డి, వెంకటేశ్వర్లు,ఆవుల దొడ్డి మద్దిలేటి,బిట్ల రమేష్, వార్డు కౌన్సిలర్ ఆంజనేయులు అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు డోన్ కు బయలు దేరి వెళ్లి,రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోండి





## -స్వఛ్ఛాంధ్ర- స్వఛ్ఛదివస్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. జనవరి 18 పల్లె వెలుగు** 0ంతంత):మన ఇంటితో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శనివారం స్వఛ్ఛాంధ్ర-స్వఛ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణమంతా కలియతిరిగి పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు.లి ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వఛ్ఛాంధ్ర-స్వఛ్ఛదివస్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు ,బస్ స్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఈ నెల నుండి 12 నెలల పాటు నెలకు ఒక థీమ్ తో స్వఛతే కార్యక్రమం చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జనవరి మాసానికి సంబంధించి న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్ తో కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జిల్లావ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టామన్నారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించు కోవచ్చన్నారు. పట్టణాలలో ఉన్న పెద్ద పెద్ద గార్బేజ్ పాయింట్లను తొలగించి వాటి స్థానంలో మొక్కల్ని నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. హెల్తీ స్టేట్- హ్యాపీ స్టేట్ లో భాగంగా ప్రజలు ఎప్పుడు ఆరోగ్యంగా, ఆనందంగా, సంతోషంగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఇంటి నుండి సేకరించిన చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా విభజించి తడి చెత్త నుంచి కంపోస్ట్ తయారు చేసి సంపద సృష్టించే కార్యక్రమం చేపడతామన్నారు. స్వఛ్ఛాంధ్ర- స్వఛ్ఛదివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రభుత్వం సంకల్పించిన లక్ష్యానికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. బస్టాండ్ ప్రాంగమంతా కలియ తిరుగుతూ ప్లాటాఫ్మ్స్, దుకాణాలు, హొటళ్లు, చిరు షాపులన్నిటిని పరిశీలించి చెత్తాచెదారాన్ని తొలగించే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. దుకాణదారులతో మాట్లాడుతూ వేస్ట్ మెటీరియల్ ను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా చెత్తకుండీల్లో వేసేందుకు పెద్దపెద్ద చెత్తకుండీలను ఏర్పాటు చేసి సైన్ బోర్డులు ప్రదర్శించాలన్నారు. కలెక్టర్ వెంట స్వఛతే కార్యక్రమంలో పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ రజియా సుల్తానా, డిపో మేనేజర్ గంగాధర్, వార్డ్ కౌన్సిలర్ శేషయ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నంద్యాల మున్సిపల్ కార్యాలయము నుండి మున్సిపల్ టౌన్ హాల్ వరకు నిర్వహించిన స్వఛతే భారీ ర్యాలీని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో పాటు ఎమ్మెల్సీ ఇసాక్ బాషా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో కలెక్టరేట్ ముఖ ద్వారం నుండి పిజిఆర్ఎస్ సెంటినరీ హాలు, కలెక్టర్ కార్యాలయ పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేసే కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విషు? చరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష?, అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యాలయం సిబ్బంది అందరి చేత స్వఛరేద ప్రతిజ్ఞ ను కలెక్టర్ చేయించారు.





# రీ సర్వే పై అవగాహన కార్యక్రమం

## రీ సర్వే పారదర్శకంగా పూర్తి చేయాలి :జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**నరసాపురం చీఫ్ బ్యూరో జనవరి 18,.పల్లె వెలుగు** రీ సర్వేపై మంచి అవగాహన పెంచుకుని మంచి ఫలితాలు తీసుకురావాలని సంబంధిత అధికారులకు జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు

శనివారం నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో జిల్లా ఇన్చార్చి సర్వే అధికారి, తహశీల్దార్లు,రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లు,మండల సర్వేలు, గ్రామాల సర్వేయర్లు, వీఆర్వోలకు స్థానిక వైయన్ కళాశాల పీజీ సెమినారు హాల్లో నాలుగో దశ రీ సర్వే పనులు ప్రారంభంపై అవగాహన సదస్సును జిల్లా జాయింటు కలెక్టరు నిర్వహించారు.ఈ సదస్సుకు జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ రీ సర్వేపై రెవిన్యూ అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రికార్డులు పారదర్శకగా నిర్వహించాలని చెప్పారు.విలేజి బౌండరీ ఖచ్చితంగా పాటించాలని, ప్రభుత్వ భూములు సంబంధించి శాఖల వారీగా ఇరిగేషన్, డ్రైనేజీ, దేవస్థానం జిల్లా పరిషత్తు భూములకు సంబంధించి ముందుగా నోటీసులు ఇచ్చి సర్వే నిర్వహించాలన్నారు. రైతులు భూములకు ముందుగా నోటీసులు ఇచ్చి రైతులు ఆధ్వర్యంలో సర్వేలు చేయాలని,లేకపోతే ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు.అధికారులకు, సిబ్బందికి పలు సూచనలను జారీ చేసి జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో ఆర్డీవో దాసిరాజు,ఇంచార్చి జిల్లా సర్వే అధికారి కె.శ్రీనివాసు, ఇన్స్పెక్టరు ఆఫ్ సర్వే యన్.వి.ఆర్. కె.ప్రసాదు, సర్వే పరిశీలకులు యన్.కరుణాకర్, నరసాపురం రెవిన్యూ డివిజన్ తహశీల్దార్లు,రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లు,మండల సర్వేయర్లు,గ్రామాల సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

# మన ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ ర్యాంకుకు సహకరించండి.

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి, చీఫ్ బ్యూరో జనవరి 18పల్లె వెలుగు**

మన ఇంటితో పాటు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ తో పాటు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య, శాప్ చైర్మన్ రవి నాయుడు, కార్పొరేటర్లు ఆర్.సి మునికృష?, అన్నా అనితా, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటారు.

ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా జీవిస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ ను నిర్వహిస్తామని అన్నారు. ఏప్రిల్ 2025 లోపు ఇంటింటి చెత్త సేకరణ 100 శాతం నిర్వహించేలా చేయడం, అక్టోబర్ 2025 లోపు చెత్తకుప్పలు లేకుండా చేయాలన్నదే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. నూతన సంవత్సరంలో క్లీన్ స్టార్ట్ అనే థీమ్ మన ఇల్లు, మన ఆఫీసు, సచివాలయాలు, బస్టాండ్లు, పరిసరాలను శుభ్రం చేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరికి వారు స్వఛరేదంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. తద్వారా మన నగరంతో పాటు రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా మారుతుందని అన్నారు.

కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర - స్వచ్ దివస్ కార్యక్రమం లో భాగంగా ప్రకాశం పార్కుల్లో చెత్త తొలగించి , మానవాహారం ఏర్పాటు చేశామని అన్నారు. శెట్టిపల్లి వద్ద పెద్ద చెత్త కుప్పలను తొలగించి మొక్కలు నాటడం జరిగిందన్నారు. పారిశుద్ధ్యం పై ప్రజల్లో అవగాహన కల్పించామని అన్నారు. ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరుగా తమ సిబ్బందికి ఇవ్వాలని, కాలువల్లో వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ ప్రజలందరూ ఎవరికి వారు తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వఛారేద్ర ప్రదేశ్ స్థాపన దిశగా అడుగులు వేస్తున్నారని అందరూ సహకరించాలని అన్నారు.



ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి.ఈ.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు

# భవ సాగరాన్ని దాటించేది భగవన్నామమే

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే



**ఎమ్మిగనూరు. జనవరి 18 .పల్లె వెలుగు** :ప్రాపంచిక మాయ నుండి శాశ్వతమైన ఆనందాన్ని కలిగించేది భగవంతుడి నామమేనని, అటువంటి భగవన్నామస్మరణ ప్రతిజీవి అలవరచుకోవలెనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండలం, రాళ్ళదొడ్డి గ్రామంలోని శివాలయం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై డి. జగదీశ్ చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, మురళి, నర్సన్న, సోమిరెడ్డి, అర్చకులు శ్రీరాములుయాదవ్, గొల్ల గోవిందు, డి.జి వీరన్న, చిన్న తిమ్మప్ప, సోమిరెడ్డి, బోయ వీరేసు, ఈశ్వరయ్య, బోయ వెంకటేశ్ , బోయకాశిమన్న, వీరన్న, చిన్న తిమ్మప్ప, రామకృష?, రమేష్, తిమ్మప్ప, పెద్ద తిమ్మప్ప, బోయశీను, వీరేశ్, కరుణాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, భాస్కర్, రవికుమార్, ఈశ్వరయ్య, మూకి తిమ్మప్పతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# కమ్యూనిస్టు యోధులు కామ్రేడ్ టి. నరసింహాయ్య కు విప్లవ జోహార్లు.

**బేతంచెర్ల జనవరి 18పల్లె వెలుగు .** సిపిఎంపార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా ఉద్యమ నిర్మాత, నిరంతరం ప్రజాసేవకు అంకితమై, ప్రజలందరికీ కూడు,గూడు,విద్య,వైద్యం అందుబాటులోకి రావాలని, పెట్టుబడుదారి సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పెకిలించి సోషలిస్టు రాజ్య స్థాపనకై, అహర్నిశలు కృషిచేసిన కామ్రేడ్. తెలకపల్లి నరసింహయ్య ఆశయ సాధనకు,ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం బేతంచెర్ల టౌన్ కార్యదర్శి వైబి. వెంకటేశ్వర్లు బేతంచెర్ల మండల సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై ఎల్లయ్య లు అన్నారు. సిపిఎం కార్యాలయంలో బేతంచర్ల మండల సిపిఎం కార్యదర్శి మధు శేఖర్ అధ్యక్షతన జరిగిన తెలకపల్లి నరసింహయ్య ఆరవ వర్ధంతి సభలో పాల్గొనడం జరిగింది. ముందుగా తెలకపల్లి నరసింహయ్య చిత్రపటానికి, పట్టణ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, ఎస్ సాధిక్ హుస్సేన్ లు పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం వారు మాట్లాడుతూ తెలకపల్లి నరసింహయ్య సిపిఐ నుండి సిపిఎం పార్టీ ఏర్పడిన తర్వాత, జిల్లా మొత్తం తిరిగి, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుతూ, పార్టీ అభివృద్ధి కోసం,నిరంతరం కృషి చేశారని, కార్యకర్తలను తమ కుటుంబంలో ఒకరిగా భావించి,నిరంతరం వారి కష్టాలలో పాలుపంచుకొని ముందుకు పోయేలా కృషి చేశారని, నేటి తరానికి ఆదర్శప్రాయుడిగా నిలిచి,రాయలసీమ జిల్లాలలో అనేక ప్రాజెక్టుల నిర్మాణానికి ఎనలేని కృషి చేసిన గొప్ప మహనీయుడని అన్నారు.జిల్లాలలో అభివృద్ధి కోసం కృషి చేయాలని పోరాటం చేయడంతో పాటు,ఆయన రైతుల సమస్యల పరిష్కారం కోసం, పంట కాలువల నిర్మాణానికి, రిజర్వాయర్లు, ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తూ, నిరంతరం పోరాటం చేస్తున్న నరసింహయ్య కృషికి, అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తో సహా,ముఖ్య నాయకులు గౌరవించి ఆయన చేసిన వినతులపైన వెంటనే అధికారులు చర్యలు తీసుకునేలా రైతులకు న్యాయం జరిగేలా చూసే వారని, అంతటి మహనీయుడు తెలకపల్లి నరసింహయ్య కలలు గన్న సోషలిస్టు రాజ్య స్థాపనకై సిపిఎం పార్టీ కార్యకర్తలందరూ కృషి చేయాలని, అప్పుడే ఆయనకు




నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, సిఐటియు కార్యకర్తలు సిహెచ్. మద్దిలేటి స్వామి,యు.హరిప్రసాద్ శెట్టి జె.శ్రీనివాసులు, ఎస్ఎ. కలాం, భాస్కర్, భాష, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ కే భాష, మద్దిలేటి, స్వామి నాయుడు, నారాయణ, కుల్లాయప్ప సిఐటియూ కార్యకర్తలు పాల్గొన్నారు

# పెన్షన్ టెన్షన్

**నంద్యాల రూరల్, జనవరి 18పల్లె వెలుగు** మిగతా పథకాలు ఎలా ఉన్నా... ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది అని సీఎం చంద్రబాబు తాజా వ్యాఖ్యల్ని బట్టీ అర్థమైపోతోంది.

ఈ పథకాన్ని ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. మిగతా పథకాల కంటే.. పెన్షన్‌కి ఆయన ఇంతలా వెయిటేజ్ ఇస్తుండటానికి బలమైన కారణం ఉంది. పెన్షన్ తీసుకునే వారిలో.. చాలా మంది పేదలు, నిరు పేదలూ ఉన్నారు. వ ృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, రోగాల బాధితులు ఇలా సమాజంలో అనేక వర్గాల వారు.. ఈ పెన్షన్లను పొందుతున్నారు. ఇవి సరిగ్గా అందితే.. పేదల జీవితాల్లో ఎంతో కొంత మంచి మార్పు వస్తుంది అనే ఆలోచనలో సీఎం చంద్రబాబు ఉన్నారు. ఈ క్రమంలో పింఛన్లకు సంబంధించి వచ్చిన కొత్త రూల్స్ తెలుసుకుందాం.

**ఉద్యోగులకు షాక్:** ఈసారి పెన్షన్లు ఇచ్చేటప్పుడు.. సచివాలయ ఉద్యోగులపై సీఎం చంద్రబాబు ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. ఏ ఉద్యోగి అయినా.. లబ్దిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ ఇవ్వాల్సిందే. అలా కాకుండా.. లబ్దిదారులను తమ దగ్గరకు రప్పించుకుంటే మాత్రం, ఆ ఉద్యోగికి సస్పెన్షన్ ఆర్డర్స్ వెంటనే వెళ్లిపోతాయి. ఆ ఉద్యోగి తప్పు చేసిన గంటలోనే ఆర్డర్స్ వెళ్తాయి. ఇందుకు సంబంధించి సీఎం చంద్రబాబు ఓ వ్యవస్థను రెడీ చేస్తున్నారు. ఉద్యోగుల కదలికను సెల్‌ఫోన్ ద్వారా మానిటరింగ్ చెయ్యబోతున్నారు. పెన్షన్ పొందే వ్యక్తి ఉండే ప్రదేశానికి 300 అడుగుల కంటే ఎక్కువ దూరంలో ఉండి పెన్షన్ ఇస్తే.. ఆ ఇచ్చిన సచివాలయ ఉద్యోగిపై చర్యలు తీసుకుంటారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు స్వయంగా చెప్పారు. ఇకపై పెన్షన్లకు సంబంధించి సీఎం చంద్రబాబు ప్రతి నెలా పెన్షన్ ఇచ్చిన రోజే.. మధ్యాహ్నం నుంచి %×ఓ=ూ% సర్వే చేపట్టబోతున్నారు. ఇది ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం. ఇది లబ్దిదారులకు ఫోన్ కాల్ రూపంలో వెళు ్తుంది. ఇందులో మీకు పెన్షన్ వచ్చిందా? వస్తే 1 నొక్కండి, రాకపోతే 2 నొక్కండి అని వస్తుంది. పెన్షన్ వచ్చిన వారు 1, రాని వారు 2 నొక్కుతారు. దాంతో.. ఎంత మందికి పెన్షన్ వచ్చిందో తెలిసిపోతుంది. %×ఓ=ూ%లో మరో కాల్ కూడా ఉంటుంది. అందులో.. సచివాలయ ఉద్యోగి మీకు పెన్షన్ ఇంటికి వచ్చి ఇచ్చారా? లేదా? అని ప్రశ్నిస్తారు. ఇంటికి వచ్చి ఇస్తే 1, ఇంటికి రాకుండా ఇస్తే 2 నొక్కండి అని ఉంటుంది. ఈ విధంగా కూడా.. సచివాలయ ఉద్యోగుల పనితీరుపై సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టబోతున్నారు.

**టెక్నాలజీతో చెక్:** ఏ పథకాలు ఇచ్చినా, ఇవ్వకపోయినా, పెన్షన్ సరిగ్గా ఇస్తే.. అది తమ ప్రభుత్వానికి మేలు చేస్తుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. గత 7 నెలల్లో మిగతా సూపర్ సిక్స్ పథకాలు అమలవ్వకపోయినా, ప్రజల్లో భారీ వ్యతిరేకత రాకపోవడానికి కారణం.. పెన్షన్ పథకం సరిగ్గా అమలవుతుండటమే అని సీఎం భావిస్తున్నారు. ఐతే.. ఇప్పటికీ జిల్లాల్లో కొంతమంది తమకు పెన్షన్ రాలేదని అంటున్నారు. ఇలాంటి వారి నెలకు 60 వేల మంది దాకా ఉంటున్నారు. 63 లక్షల్లో 60 వేల మందికి పెన్షన్ రాకపోవడం అనేది చిన్న విషయమే కావచ్చు. కానీ వాళ్లకు మాత్రం ఎందుకు మిస్సవ్వాలి.. అనేది సీఎం చంద్రబాబు ఆలోచన. అందుకే.. ఈసారి ఫిబ్రవరి నుంచి పెన్షన్లకు సంబంధించి.. జీరో టాలరెన్స్‌తో పనిచేయబోతున్నారు. అర్హులైన వారికి ఎవరికి పెన్షన్ అందకపోయినా, సచివాలయ ఉద్యోగులకు షాకులు తప్పవు.



## కొలనుభారతిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కొత్తపల్లి: జనవరి 18 పల్లె వెలుగు** పవిత్ర పుణ్యక్షేత్రమైన సరస్వతి క్షేత్రంగా వీరాజిల్లుతున్న కొలనుభారతి దేవి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసుకొన్నారు. శ్రీ కోధినామ సంవత్సరం పుష్య మాసం ఉత్తరాయణం క ృష? పక్షం, హేమంత ఎలీలీతువు ఉత్తరాషాఢకార్తె బహుళ పంచమి శనివారం రోజున చదువుల తల్లి సరస్వతి దేవి ప్రత్యేక ఆలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దీనికి తోడు సంక్రాంతి పర్వదిన సెలవులు పూర్తి కావస్తుండడంతో కొలనుభారతి క్షేత్రంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని భక్తిపరావశ్యంతో తరించి పోయారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన చిన్నారులకు ఆలయ పురోహితులు భీజాక్షరాలు దిద్దించి అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు.

## 9 వ రోజు పోలీసు కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహధారుడ్య పరీక్షలు.

**కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 246 మంది అభ్యర్ధులు ఎంపిక.**



**కర్నూలుపల్లె వెలుగు** ..పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా కు సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు %ూూూ% రెండవ బెటాలియన్ లో 9 వ రోజు దేహదారుడ్య పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

ఈ దేహాదారుడ్య సామర్థ్య పరీక్షలను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ రోజు 600 మంది అభ్యర్దులను పిలిచారు. 338 మంది అభ్యర్దులు బయోమెట్రిక్ కు హాజరయ్యారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత ఎత్తు, ఛాతీ వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టులు నిర్వహించారు.అనంతరం వీరందరికీ ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్ లు 1600 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు.

1600 మీటర్ల పరుగు పరీక్షలో 277 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.
100 మీటర్ల పరుగు పరీక్షలో 172 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.
లాంగ్ జంప్ లో 237 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

కానిస్టేబుల్ మెయిన్స్(ఫైనల్) పరీక్షకు 9 వ రోజు 246 మంది అభ్యర్దులు అర్హత సాధించారు.ఏదైనా సమస్యల పై , ఇతర కారణాలతో అప్పీలు చేసుకున్న అభ్యర్థులు జనవరి 28 వ తేదీన హాజరు కాగలరని జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు హెూంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ క ృష?మోహన్, డిస్పీలు, సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## బడ్జెట్లో మిడిల్ క్లాస్ కు గుడ్ న్యూస్

**నంద్యాల రూరల్, జనవరి 18పల్లె వెలుగు** నారు పోశావా.. నీరు పెట్టావా? కోత కోశావా? కుప్పనూర్చవా? ఒరేయ్ తెల్ల కుక్క.. నీకు శిస్తు ఎందుకు కట్టాలిరా.. అని సీనియార్ ఎన్టీఆర్ 20ఏళ్ల క్రితం చెప్పిన డైలాంగ్ ఇప్పటికీ ఫేమస్. స్వతంత్ర పోరాట యోధుడు వీరపాండ్య కట్ట బ్రహ్మణ బ్రిటిష్ వారి పన్ను విధానానికి ఎదురుతిరిగి ప్రశ్నించిన తీరుని మేజర్ చంద్రకాంత్ సినిమాలో కళ్లకు కట్టినట్టు చూపించారు. అయితే రాజ్యాలు పోయినా.. రాజులు మారినా? దేశంలో పేద ప్రజల్ని పిండి పిప్పి చేసే పన్ను విధానాలు మాత్రం మారడం లేదు. పేదవాడిపైనే పన్ను భారం అన్నట్లు ప్రస్తుతం ట్యాక్స్ స్కేల్ ఉంది. సంపన్నులు ఎక్కువ ట్యాక్స్ కడితే.. వారికి పన్నులో రాయితీ ఉంటుంది. కానీ.. ఓ సామాన్యుడిపై సర్వీస్ ట్యాక్స్ అని, జీఎస్టీ అని, ఎస్జీటీ అని, సీజీఎస్టీ అని, కన్స్యూమర్ ట్యాక్స్ అని పదుల సంఖ్యలో పన్నులు విధిస్తోంది ప్రభుత్వం.

గత ఆర్థికసంవత్సరం ఇంప్లిమెంట్ చేసిన ట్యాక్స్ శ్లాబ్లై ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ (%చీఅతీఝశ్రీఞ ూఎవ్ఝష్ట్రుతీఝఝఅ%), కేంద్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా చిన్నా చితక ఉద్యోగాలు చేసుకునే వారిపై 2024-25 ఆర్థిక సంవత్సరం ట్యాక్స్ విధానం పెద్ద దెబ్బే కొట్టింది. ఆ విషయం సెంట్రల్ గరవర్నమెంట్కు అర్థమైంది. ఎన్డీయే కూటమి పన్నుల పెంపుపై 2024 పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపింది. ఇండియా జీడీపీ వ ృద్ధి రేటు కూడా తగ్గింది. దీంతో ఈ ఏడాది ఆచితూచి ట్యాక్స్ శ్లాబ్ను తయారు చేయనున్నట్లు తెలుస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు పెంచాలని ఆర్థికవేత్తలు, కన్సల్టింగ్ సంస్థలు సైతం అభిప్రాయపడుతున్నాయి. అనుకున్నట్లే బడ్జెట్లో భారీ గుడ్న్యూస్లు ఉంటాయని ప్రభుత్వ వర్గాలు నుంచి సమాచారం. నెక్ట్స్ ఫైనాన్షియల్ ఈయర్ బడ్జెట్లో మోదీ చేయబోయే మ్యాజిక్ ఏంటి? కష్టజీవులని నిర్మలమ్మ ఎలా కణికరిస్తుంది ? ఇప్పుడు చూద్దాం రండీ..!



**రేపే గ్రూప్ 2 'కీ' విడుదల.. టీజీపీఎస్సీ కీలక సూచనలు** ఫైనాన్స్ మినిస్టర్ నిర్మలా సీతారామన్ ఫొటోకి మథర్ తెరిస్సా గెటప్ వేసి.. మథర్ ట్యాక్సిస్ పేరు పెట్టి సోషల్ మీడియాలో మీమ్స్ కూడా వైరల్ అయ్యాయి. తాజాగా పాప్కాన్పై మూడు రకాల ట్యాక్స్ వేస్తున్నారని కూడా నిర్మలా సీతారామన్ను ట్రోల్ చేశారు. ముఖ్యంగా మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్, వేతన జీవులు ఆమెపై చాలా ఫైర్ అవుతున్నారు. వాళ్ల కోపాన్ని తగ్గించడానికి మోదీ ఓ మంత్రం చదవనున్నట్లు తెలుస్తోంది. ఫైనాన్స్ డిపార్ట్మెంట్, %ూమీ% అధికారులు గత రెండు నెలలుగా బడ్జెట్ (%దీబఎస్త్రవ్% 2025-26) ప్యానెల్తో చర్చిస్తున్నారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రకటించనుంది. ఆరోజు కేంద్ర ప్రభుత్వం (%జవత్‌తీఝశ్రీ +శీజవతీఅఎవత్%) గుడ్న్యూస్ చెబుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. 2025 బడ్జెట్లో ఈ మ్యాజిక్స్ జరుగుతాయని ఆర్థికవేత్తలు, మేధావులు చర్చించుకుంటున్నారు.

%=ఝుఐ ఖశ్రీంశీ : దీబఎస్త్రవ్% 2025: ఫిబ్రవరి

**1న కేంద్ర బడ్జెట్.. వాళ్లకి బిగ్ రిలీఫ్**

ఎంప్లాయిస్ను కూల్ చేయడానికి స్టాండర్డ్ డిడక్షన్ కేంద్రం పెంచనున్నట్లు తెలుస్తోంది. గతేడాది రూ.50 వేలు ఉన్న స్టాండర్ట్ డిడక్షన్ను రూ.75వేలకు పెంచింది. ఉద్యోగుల మీద భారాన్ని తగ్గించాలంటే దీన్ని ఇంకా తగ్గించాలనేది సెంట్రల్ ముందున్న ఆప్షన్. వినియోగాన్ని పెంచి.. జీడీపీ వ ృద్ధిని ఊతమిచ్చేందుకు కేంద్రం ముందు ఆ నిర?యాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న పన్ను విధానంలో ట్యాక్స్ శ్లాబ్లను సవరించడం రెండో ఆప్షన్. యానువల్ ఇన్కం రూ.12-15 లక్షలు ఉద్యోగులకు 20 శాతం ట్యాక్స్ పడుతుంది. అయితే దీన్ని రూ.12 - రూ.15 లేదా రూ.20 లక్షలు చేసే ఆలోచనలో కేంద్రం ఉందట.

రూ.15 లక్షల పైబడి ఆదాయం ఉన్నవారు 30 శాతం ట్యాక్స్ కట్టాలి. కానీ దాన్ని రూ.18-20 లక్షల యానువల్ ఇన్కం ఉన్నవారికి వర్తింపజేయాలనే సిఫార్సు కూడా కేంద్రం ముందు ఉంది. 60ఏళ్లు దాటిన వ ృద్ధులకు సపరేట్గా ట్యాక్స్ విధానాన్ని అమలు చేసేందుకు కేంద్రం ఆలోచిస్తోంది. సీనియర్ సిటీజన్లకు రూ.3 లక్షల పన్ను మినహాయింపు ఉంది.

ప్రస్తుతం భారత్లో బంగారంపై 6 శాతం దిగుమతి పన్ను విధిస్తున్నారు. 2024 కేంద్ర బడ్జెట్లో బంగారంపై దిగుమతి పన్నును 15 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారు. ఈ తగ్గింపు 2024 జూలై 24న అమల్లోకి వచ్చింది. బంగారం దిగుమతులను అరికట్టడానికి, వాణిజ్య లోటును తగ్గించడానికి రాబోయే బడ్జెట్లో బంగారంపై దిగుమతి సుంకాన్ని పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.

హౌస్ లోన్లకు, ఈఎంఐలకు ఇన్కమ్ ట్యాక్స్ ప్రయోజనం చేకురేలా ఆలోచిస్తున్నారు.

2003లో సెక్షన్ 80సీ కింద గరిష్టంగా రూ.లక్ష వరకు మినహాయింపు లభించింది. 2014లో ఈ పరిమితిని రూ.1.5 లక్షలకు పెంచి కొంత ఉపశమనం కలిగించినా ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరుగుదల సరిపోలేదు. జీవన వ్యయం, పన్ను చెల్లింపుదారులపై పెరుగుతున్న ఆర్థిక భారంతో సెక్షన్ 80సీ పరిమితిని మరింత పెంచాలని, ప్రస్తుత ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా దీన్ని రూ.3.5 లక్షలకు పెంచాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. దీనికి అనుగుణంగా కేంద్ర నిర?యం తీసుకోనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

2023-24 ఫైనాన్షియల్ ఈయర్లో 8.2 శాతం ఉన్న జీడీపీ వ ృద్ధి రేటు.. 2024-25లో 6.4 శాతానికే ఉండొచ్చని కేంద్ర గణాంకాలు అంచావా చెబుతుంది. వినియోగ స్థాయి తగ్గడమే దీనికి కారణమట. అందుకే వచ్చే బడ్జెట్లో డెవలప్మెంట్ ప్రోత్సహించే చర్యలు ఉంటాయని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం.




**కొత్తపల్లి: జనవరి 18పల్లె వెలుగు** అందరం కలసి కట్టుగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని తహసీల్దార్ ఉమారాణి, గుమ్మడాపురం సర్పంచు నక్క విజయ్ కుమార్లు అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యలయ పరిసరాలను, గుమ్మడాపురం గ్రామాలలో స్వఛ్ఛఆంధ్ర- స్వఛ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గ్రామాలలో వీధులను, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొంటే ఆరోగ్యవంతులుగా ఉంటామని చెప్పారు. అనారోగ్యాల భారిన పడకుండా ఉండాలంటే తప్పకుండా శుభ్రతను పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, ఉపసర్పంచు శ్రీనివాసులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# మన ఇంటి తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి





## మున్సిపల్ కమిషనర్ కిషోర్

**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 18పల్లె వెలుగు** మన ఇంటి తోపాటు పరిసరాలను శుభ్ర ఉంచుకోవాలని ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ కిషోర్ పేర్కొన్నారు.

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శు క్రవారం స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు అందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి అధికారులు, సిబ్బందితో కలిసి స్వఛ్ఛ ఆంధ్రపై నినాదాలు చేస్తూ నాలుగు రోడ్ల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ ప్రతినెల3వ శనివారం స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా జీవిస్తారని అన్నారు ఇందులో అందరూ సహకరించాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో నంద్యాల ఆర్డీవో విశ్వనాధ్ , ఆళ్లగడ్డ తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, మున్సిపల్ కార్యాలయం ఇంజనీర్ తేజ, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.







# స్వచ్ఛతకై ఏకమవుదాం

## స్వఛ్ఆంధ్ర స్వచ్ఛ దివాస్ లో భాగంగా మానవ హారం ఏర్పాటు చీపురు పట్టిన ఎంపీడీవో మరియు టీడిపి నాయకులు

**రుద్రవరం ప్రతినిధి జనవరి 18 పల్లె వెలుగు**
శనివారం రుద్రవరం మండల కేంద్రంలో నిర్వహించిన "స్వఛ్ ఆంధ్ర - స్వఛ్ దివాస్" కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం నుండి అమ్మవారిశాల కూడలి మీదుగా శివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అమ్మవారిశాల కూడలి లో మన హారంగా ఎర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందరరేగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించుకుని, పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని, అందరి భాగస్వామ్యం, సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఇళ్లను శుభ్రంగా ఉంచుకుని చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త బండిలో వేయాలని, ఇంటిలోని తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. అన్నం తినడానికి ముందు చేతులను పరిశుభ్రంగా కడగాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, టీడిపి మండల కన్వీనర్ లింగం వెంకట రంగనాయకులు శ్రేష్టి, ఈఓ సుబ్బారావు చీపురు పట్టి చెత్తను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి , టిడిపి మండల కన్వీనర్ ఎల్వి రంగనాయకులు,పి ఆర్ ఏ ఈ కమల్ సాహెబ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రమణ్యం , పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్, ఏపీవో ప్రతాప్, ఈవో సుబ్బారావు, రెవెన్యూ అధికారులు సంజీవరెడ్డి , ఓబయ్య, పంచాయతీ కార్యదర్శులు , వెలుగు సిబ్బంది, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.





# శ్రీ మద్దులేటీ నరసింహా స్వామి ఆదాయం 2 లక్షల 64 వేలు రూపాయలు.





**బేతంచెర్ల జనవరి 18(పల్లె వెలుగు ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష?వ క్షేత్రం, లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం, శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహాస్వామి దేవాలయమునకు,సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.శ్రీ స్వామి అమ్మ వార్లను భక్తులు వేకువ జాము నుండే దర్శించికొని,గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు, తలనీలాలు వంటి మొక్కులు చెల్లించుకున్నారు. తద్వారా శనివారం శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామివారి సేవ టికెట్లు ద్వారా, లడ్డు ప్రసాదముల ద్వారా, రూముల బాడుగ ల ద్వారా,2 లక్షల 64 వేల 20 రూపాయలు ఆదాయం సమ కూరిందని, ఉప కమిషనర్ %డ% శ్రీ మద్దిలేటి లక్ష్మి నరసింహాస్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి..

**వెలుగోడు జనవరి 18 పల్లె వెలుగు** వెలుగోడు గ్రామంలో స్థానిక రిజర్వాయర్ సమీపంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి శనివారం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, టిడిపి మండల అధ్యక్షుడు అన్నారపు శేషిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.

ఈ సందరరేగా మాజీ ఎంపీటీసీ సీనియర్ టిడిపి నాయకుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ టిడిపి స్థాపించిన తొమ్మిది నెలల్లోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి కూడు, గూడు, గుడ్డ నినాదంతో పేదల సంక్షేమానికి క ృషి చేశారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించారన్నారు. బడుగు, బలహీన, వర్గాలకు మంత్రివర్గంలో పెద్ద పీట వేశారన్నారు. మండలాలు ఏర్పాటు చేసి ప్రజల వద్దకు పాలన అందించారన్నారు.

మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తాగు, సాగు నీటి పథకాల ఏర్పాటు చేశారన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టుతో ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలకు త్రాగునీటిని అందించిన ఘనత ఎన్టీఆర్ కె దక్కుతుందన్నారు. తెలుగువారిని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వడం సముచితమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్, సీనియర్ టిడిపి నాయకుడు రాష్ట్ర అవార్డు గ్రహీత అమీర్ హంజ, టౌన్ ప్రెసిడెంట్ ఖలీల్ ఖాన్, శంకర్ రెడ్డి,పీర్ భాష,శాలు భాష,కూటమి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# ఈఓ అశ్విని కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం. ప్రధాన కూడలి పై ర్యాలీ చెత్తాచెదారం తొలగింపు.





**సిరివెళ్ల(పల్లె వెలుగు** శిరివెళ్ల : మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ అశ్విని కుమార్ ఆధ్వర్యంలో స్వఛ్ ఆంధ్ర స్వఛ్ దివస్ కార్యక్రమాన్ని శనివారం ముమ్మరంగా నిర్వహించారు. ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప, తాసిల్దార్ పుష్పకుమారి, ఈ ఓ పి ఆర్ డి శర్మ ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు హాజరు అయ్యారు. శిరివెళ్ల గ్రామపంచాయతీ నుండి ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు.ప్రధాన రహదారికి ఇరువైపులా చెత్తాచెదారాన్ని తొలగిస్తూ నివాస ప్రాంత ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేశారు. తమ తమ కుటుంబ నివాసాల నుండి స్వఛ్ఆంధ్ర స్వఛ్ దివస్ కార్యక్రమాన్ని అవలంబించి పరిసరాలను రహదారులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం స్వఛ్ ఆంధ్ర స్వఛ్ దివస్ కార్యక్రమాన్ని కొనసాగించాలని ప్రజలు సైతం భాగస్వాములై పరిసరాల పరిశు భ్రతకు నాంది పలకాలని ఈవో అశ్విని కుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపిఎన్ రాజశేఖర్ రెడ్డి ఉపాధి హామీ ఏపీవో సచివాలయ ఉద్యోగులు, గ్రామపంచాయతీ అధికారులు,సిబ్బంది మరియు మాజీ జెడ్పిటిసి యామా గుర్రప్ప, సూరా రామ,ఉల్లి వెంకటసుబ్బయ్య, ఇతర నాయకులు, ప్రముఖులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 18, పల్లె వెలుగు**
మన చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం పెంటపాడు మండలం పెంటపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన స్వర? ఆంధ్ర - స్వఛ్ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రంలోనే పశ్చిమగోదావరి జిల్లాను పరిశుభ్రమైన జిల్లాగా మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని సూచించారు. ప్రతీ నెలా మూడో శనివారం స్వర? ఆంధ్ర - స్వఛ్ ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. స్వర? ఆంధ్ర %--% స్వఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు,ఆసుపత్రులు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్లు, బజార్లు తదితర ప్రదేశాల్లో స్వఛ్ ఆంధ్రా కార్యక్రమం ద్వారా శుభ్రపరచాలని, స్వర? జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని కలెక్టర్ సూచించారు. భవిష్యత్ తరాలకు స్వఛ్ పరిసరాలను అందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. ప్లాస్టిక్ ఉపయోగంపై ప్రతీ ఒక్కరికి అవగాహనా ఉండాలని, ప్లాస్టిక్ రహిత జిల్లాను నిర్మించే దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఒక్కో నెల ఒక్కో థీమ్‌తో స్వర? ఆంధ్ర-స్వఛ్ఆంధ్ర ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కలెక్టర్ తెలిపారు. స్వర? ఆంధ్ర-స్వఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

వీధుల్లో చెత్తను వేయవద్దని కోరారు. మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారని తెలిపారు. స్వఛ్ ఆంధ్ర ప్రమాణానికి ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనిచ్చి పరిశుభ్రతను పాటించాలన్నారు. మన ఇంటి నుండి పరిశుభ్రతను ప్రారంభిస్తే, దానిని మన పిల్లలే ముందుకు తీసుకెళ్తారన్నారు. ఇటువంటి పరిశుభ్రత కార్యక్రమాలతో రాష్ట్రంలో అభివ ృద్ధి, సంక్షేమం సిద్ధిస్తుందన్నారు. మన ఒంటిని, ఇంటిని, ఊరిని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కదలి వచ్చి స్వఛ్ ఆంధ్ర ప్రదేశ్ సాకారానికి క ృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పార వేయవద్దని, ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటి వద్ద నుండి ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణకు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు శాసనసభ్యులు ప్రకటించారు.తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ స్వయంగా చెత్తను శుభ్రపరచడం జరిగింది. చివరిగా శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అందరితో స్వర? ఆంధ్ర - స్వఛ్ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు.

ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డిఓ ఖతీబ్ కౌసర్ బానో, డిపిఓ అరుణ శ్రీ, తహసిల్దార్ వై.శ్రీనివాస్, ఎంపీడీవో సిహెచ్ బాలాజీ వెంకట రమణ, సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, సెక్రటరీ జి. బాలక ృష?, మాజీ జెడ్పిటిసి టిడిపి నాయకురాలు దాసరి క ృష?వేణి, జె ఎస్ పి నాయకురాలు కసిరెడ్డి మధులత, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 18 పల్లె వెలుగు**

స్థానిక గాయత్రి మాత ఆలయంలో శనివారం త్యాగరాజ స్వామి ఆరాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేద పండితులు దక్షిణామూర్తి , అర్చకులు త్యాగరా స్వామికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం త్యాగరాజ స్వామి చిత్రపటాన్ని ఊరేగింపుగా గాయత్రి మాత ఆలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు, అక్కడినుండి బిక్షాట ణ కార్యక్రమం నిర్వహిస్తూ గాయత్రి మాత ఆలయం వరకు రావడం జరిగింది. ఈ సందరరేగా ఆళ్లగడ్డ కు చెందిన నాదస్వర విధ్వాంసు లుచేసిన త్యాగరాజక ృతులు అందరిని ఆదరించాయి. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగమోహన్రావు, బ్రాహ్మణ సంఘం నాయకులు మాధవరావు, సుబ్బారావు, పతంజలి శ్రీనివాసరావు , వెల్లాలశేషు, ప్రసాద్,రఘు, వ్యాస్, పద్మనాభ శర్మ, సుధాకర్ రావు, కరణం శ్రీనివాసరావు తదితర బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్య దీపిక నంది దిన పత్రిక.

## నిజాలను నిర్భయంగా వెలికితీస్తుంది.

### నంది దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గిత్త జయ సూర్య.

**నందికొట్కూరు జనవరి 18 పల్లె వెలుగు** )ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకమని ప్రజాస్వామ్యం రక్షణలో ప్రజల సమస్యలను వెలికి తీయడంలో నంది దిన పత్రిక పత్రిక కీలక భూమిక పోషిస్తుందని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. శనివారం పట్టణం లో స్థానిక అల్వల పంక్షన్ హాల్ నందు జరిగిన స్వర్గీయ టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతి వేడుక సందర్భంగా టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం నందు నంది దిన పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజా సమస్యలు సామాన్య ప్రజల సమస్యల విషయంలో దినపత్రిక నిజాలు నిర్భయంగా వెలికి తీస్తుందని ప్రారంభించిన అనతి కాలం లో నే ప్రజలా ఆదరణ పొందుతున్న పత్రిక నంది దిన పత్రిక అన్నారు. సామాన్య ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తు ప్రజల సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ప్రజలు బాగుపడాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు. వారిని చైతన్యవంతం చేస్తూ, ప్రజల మన్నలను పొందుతూ నిరంతరాయంగా ముందుకు సాగడం అభినందనీయమన్నారు.



పత్రిక రంగంలో తనదైన ముద్రను చాటుకుంటోందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాన్ని, కౌన్సిలర్ నంది దినపత్రిక ఇన్చార్జి పగడం గోపి, జాకీర్ హుస్సేన్,క్లస్టర్ ఇంచార్జ్ ముర్తు జవాలి,మాజీ కౌన్సిలర్ ఈ యం సురేంద్ర,టీడీపీ సీనియర్ నాయకులు నిమ్మకాయ ల మోహన్, కళాకార్, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ప్రభు కుమార్, ప్రేమ్ కుమార్, పగి డ్యాల మండల నాయకులు పగడం సోము, తెలుగు యువత నాయకులు ప్రేమ్ లాలు,వంశీ, గుండె పోగు ప్రకాశం, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు ఆధ్యుడు నందమూరి తారక రామారావు





### ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించిన టీడీపీ నాయకులు

**మహానంది జనవరి 18 పల్లె వెలుగు** సంక్షేమ పాలనకు ఆధ్యుడు నందమూరి తారక రామారావు అని మహానంది మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఉల్లి మధు పేర్కొన్నారు.శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మహానంది తెలుగుగంగ ప్రధాన కాలువ సమీపం లోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన సినీ,రాజకీయ రంగంలో ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు.తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు ఉల్లి మధు మాట్లాడుతూ ఎన్టీ రామారావు సంక్షేమానికి సరికొత్త అర్థాన్ని తీసుకొచ్చి,అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారన్నారు.ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులు అని చెప్పిన ఏకైక నాయకుడు అని అన్నారు.రూ 2 లకే కిలో బియ్యం,వృద్ధులకు పెన్షన్, స్త్రీలకు ఆస్తి హక్కు,బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు లాంటి సంచలన పథకాలను ప్రవేశపెట్టిన ప్రజా నాయకుడు ఎన్టీఆర్ అన్నారు.నిరుపేదకు ఆహార భద్రత,పక్కా ఆవాసం కల్పించడమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేసి పేదల గుండెల్లో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు.ముఖ్యంగా తెలుగుగంగ ప్రధాన కాలువ ద్వారా రాయలసీమకు త్రాగు నీరు ,సాగునీరు అందించిన ఘనత ఎన్టీ రామారావుకే దక్కుతుందన్నారు.తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలుగా వ్యాపింపజేసిన నేత అని,రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతినిధిగా ఖ్యాతి గడించారన్నారు.ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుబడిన మహానేత ఎన్టీఆర్ అని,ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జిలు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,కాకర్ల శివ,తెలుగుగంగ కాలువ కమిటీ చైర్మన్ చింతం క్రాంతి కుమార్ యాదవ్,టిడిపి నాయకులు శ్యామల జనార్దన్ రెడ్డి ,మహేశ్వర్ రెడ్డి,గంగిశెట్టి మల్లికార్జున,పాశం రాజా,ఆర్.ఎస్ శ్రీనివాసులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్యక్రమం

**శ్రీశైలం జనవరి 18పల్లె వెలుగు** స్వఛ్ శ్రీశైలం కార్యక్రమాలలో భాగంగా (18.01.2025) ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది.మనఊరు %--% మనగుడి - మన బాధ్యత స్వఛరేదసేవాసంస్థ, నంద్యాల జిల్లా విభాగం వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంస్థకు చెందిన సుమారు 180 మందికి పైగా స్వఛరేదసేవకులు క్షేత్రపరిధిలోని పలుచోట్ల స్వఛతా కార్యక్రమాలకు హాజరయ్యారు. ఘంటామఠం ప్రాంగణం, గంగాభవానీ స్నానఘట్టాలు, పాతాళగంగ స్నానఘట్టాలు. శిఖరేశ్వరాలయం వద్ద గల పుష్కరిణి మొదలైన చోట్ల వీరు స్వఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు.అదేవిధంగా రేపు (19.01.2025) ఏనుగులచెరువుకట్టవద్ద పారిశుద్ధ్య పనులను నిర్వహించడం జరుగుతుంది. కాగా ఇప్పటికీ ఈ సంస్థవారు ఆంధ్రప్రదేశ్, తమిళనాడుతో పాటు పలు ఇతర రాష్ట్రాలలోని 123 ఆలయాలలో స్వఛతే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లుగా ఆ సంస్థ వ్యవస్థాపకులు యం.వి శివ కుమార్ రెడ్డి తెలియజేశారు. మన రాష్ట్రంలోని అహోబిళం, కసాపురం, ఒంటిమిట్ట, కాల్వబుగ్గ, మంత్రాలయం తదితర క్షేత్రాలలో ఈ స్వఛతా కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన అన్నారు.. కాగా పలుచోట్ల జరిగిన స్వఛతా కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వఛ్ శ్రీశైలం లక్ష్యసాధనలో భాగంగా క్షేత్రపరిధిలో విస్తృతంగా పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే మనఊరు మనగుడి %--% మన బాధ్యత సంస్థ వారిచేత ఈ స్వఛతా కార్యక్రమం నిర్వహింపజేయడం జరిగిందన్నారు. ఆ సంస్థ స్వఛరేదసేవకులందరు కూడా ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ఈ సందర్భంగా దేవస్థానం తరుపున వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇంకా వారు మాట్లాడుతూ అందరి సహకారంతోనే క్షేత్రాన్ని పరిశుభ్రంగా ఉంచడం వీలవుతుందన్నారు. ప్రతి గురువారం కూడా క్షేత్రపరిధిలో ఈ విస్తృత పారిశుద్ధ్యకార్యక్రమం జరిపించబడుతుందన్నారు. దేవస్థానం సిబ్బందితో పాటు స్థానికులందరు కూడా ఈ కార్యక్రమములో పాల్గొని స్వఛ్ శ్రీశైల కార్యక్రమానికి సహకరించాలన్నారు. ఈ రోజు జరిగిన స్వఛతే కార్యక్రమములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం.నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు







## స్వచ్ఛతతోనే గ్రామాల అభివృద్ధి



**జూపాడుబంగ్లా జనవరి 18( పల్లె వెలుగు** మండలంలోని తాటిపాడు , జూపాడుబంగ్లా గ్రామంలో తహసిల్దార్ కార్యాలయం ,ఎంపీడీవో కార్యాలయం దగ్గర స్వేఛ్ ఆంధ్ర- స్వేఛ్ దినాస్ కార్యక్రమం శనివారం తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో డి. గోపికృష?, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వేఛ్ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పిలుపు మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వేఛ్ ఆంధ్ర- స్వేఛ్ దివాస్ నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల ప్రత్యేకంగా పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తొలగించే కార్యక్రమం స్థానికులతో కలిసి నిర్వహిస్తామన్నారు. స్వఛతే అనేది ప్రజల జీవన విధానంలో భాగం కావాలి అన్నారు. స్వఛతే అనేది ప్రజల ఆలోచనకు ప్రతిరూపం కావాలి స్వఛతే పరిశుభ్రత అనేది మనందరి జీవితంలో ఒక భాగం అనే పదాన్ని గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది , వెలుగు ఏపీఎం అంబమ్మ, గ్రామ సర్పంచ్ బాలయ్య, ఆశా కార్యకర్తలు, పొదుపు మహిళలు, స్వఛభారత్ కార్మికులు, పాల్గొన్నారు.



### బీరం విద్యాసంస్థలను సందర్శించిన మంత్రి మండిపల్లి



**కడప, చీఫ్ బ్యూరో జనవరి 18:- పల్లె వెలుగు** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరు పర్యటన సందర్భంగా శనివారం మైదుకూరులోని బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల నిర్వాహకులు బీరం సుబ్బారెడ్డి, తనయుడు శ్రీకాంత్ రెడ్డి, కుటుంబసభ్యులు కలిసి సీఎం పర్యటనకు వచ్చిన ముఖ్య అతిథులకు భోజనం వసతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీరం పాఠశాలను సందర్శించిన రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని బీరం సుబ్బారెడ్డి, కుటుంబసభ్యులు ఘనంగా దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఆహ్లాదకరమైన వాతావరణం లో విద్యార్థులకు నాణ్యమైన, అధునాతన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన విద్యను బీరం విద్యాసంస్థలు అందిస్తుండడం అభినందనీయమన్నారు. విద్యాసంస్థల ఉపాధ్యాయ, అధ్యాపక బృందంను మంత్రి కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట్ విద్యాసంస్థల జేఏసీ కన్వీనర్ డాక్టర్ పాపిరెడ్డి, మదన మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### "ప్లాంట్ డాక్టర్స్"డైరీ మరియు కేలండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..

**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 18: పల్లె వెలుగు** వ్యవసాయ అధికారుల సంఘం ఆద్వర్యంలో ప్రచురించిన "ప్లాంట్ డాక్టర్స్ " డైరీ మరియు కేలండర్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. స్థానిక కలెక్టరేట్ లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హాబీబ్ భాషా జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం నాయకులు గౌరవ అధ్యక్షులు బుజ్జి బాబు, జిల్లా ప్రెసిడెంట్ వెంకటేష్ , సెక్రటరీ పవన్ కుమార్ జిల్లా సభ్యులు వెంకటమణి , చెన్న కేశవలు , ప్రవీణ్ కుమార్, చెన్నారావు, సుబ్బారావు, శైలజ, ఉష తదితరులు పాల్గొన్నారు



## స్వచ్ఛంధ్ర ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి,

### ప్రభుత్వకార్యాలయాలు
### వైద్యశాలలో స్వఛరేధ్ర కార్యక్రమం,



**ఆత్మకూరు జనవరి 18 పల్లె వెలుగు** ఆంధ్ర ప్రదేశ్ ను పరిశుభ్రత పచ్చదనంతో నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లుస్వఛరేధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని తహసిల్దార్ రత్న రాధిక, బైర్లూటి పి హెచ్ సి వైద్యులు డాక్టర్ గోపాల్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం లు అన్నారు, శనివారం స్వఛరేద కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాలు వైద్యశాలల పరిసరాలను సిబ్బందితో కలిసి శుభ్రం చేశారు, ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వఛో ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు, వారి వారి కార్యాలయాల పరిధిలో చెత్త చెదారాన్ని కంప చెట్లు తదితర వాటిని తొలగించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, ప్రభుత్వం సంస్థలు ప్రజలకు మార్గదర్శిగా ఉండేలా చూడాలని పరిశుభ్రంగా ఉంచుకొని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు కూడా వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించి పచ్చదనాన్ని పెంచేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగుపై ఉందన్నారు, ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయాలకు చెందిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు,



## రైతు బాంధవుడు స్వర్గీయ ఎన్టీ రామారావు,

### ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించిన కూటమి నాయకులు,



**ఆత్మకూరు జనవరి 18పల్లె వెలుగు** వేల ఎకరాల బీడు భూములకు సాగునీరు అందించేందుకు తెలుగు గంగను తెచ్చి సాగు నీరందించి రైతు కుటుంబాల్లో ఆనందం నింపిన రైతు బాంధవుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు టిడిపి నాయకులు బన్నూరు రామలింగారెడ్డి, కేజీ గోవిందరెడ్డి, వంగాల శివరాం రెడ్డి, శివ ప్రసాద్ రెడ్డి, వేణుగోపాల్, అబ్దుల్లాపురం భాష, కలిముల్లా, నాగూర్ ఖాన్ మల్లికార్జున రెడ్డిలు అన్నారు, శనివారం శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక గౌడ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ర్పించారు, ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఇంటి రామారావు అని అన్నారు, వేల ఎకరాల బీడు భూములను సాగులోకి తెచ్చి విస్తారంగా పంటలు పండేందుకు తెలుగంగ కాలువకు శ్రీకారం చుట్టిన మహనీయుడు రామారావు అని అన్నారు, బీడు భూములను సస్యశ్యామలం చేసి రైతుల ఇళ్లలో సిరుల పంటలు కురిపించి రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు, పేద బడుగు బలహీన వర్గాలతో పాటు రైతులకు అనేక సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలిచి తెలుగు వారి హ ృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు, అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,



## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి: ఎస్ఐ కేశవ

### -లైసెన్స్ లేని వారికి చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదు



**కొత్తపల్లి: జనవరి 18 పల్లె వెలుగు** మండలంలోని దుద్యాల గ్రామంలో శనివారం గ్రామ ప్రజలతో ఎస్ఐ కేశవ సమావేశం నిర్వహించారు ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు లైసెన్స్ లేని వారికి చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదని, రోడ్డు భద్రతలను పాటించాలని సూచించారు అలాగే సమాజంలో మహిళలు చిన్నపిల్లల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడానికి గ్రామ కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు ఓటిపి ఫ్రాడ్స్ సైబర్ నెరగల పట్ల జాగ్రత్త వహించి, తమ వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోరాదని అన్నారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## కోట్రికే హరికృష్ణ జరిగిన హత్య ప్రయత్నం మాజీ రాజ్యసభ సభ్యులు పీజీ వెంకటేష్ ఆగ్రహం...

**పోలీసుల చొరవతో 24 గంటల్లోనే నిందితుల అరెస్టు.**

**జిల్లా ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం..**



**కర్నూలు ప్రతినిధి :-జనవరి 18 పల్లె వెలుగు** డోన్ వైశ్య ప్రముఖుడు కోట్రికే హరికిషన్ పై జరిగిన హత్యయత్నం కేసుపై మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్యవైశ్య కుల పెద్దలు శ్రీ టీజీ వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పొలిటికల్ నాయకులకు హెచ్చరించడం జరిగింది. అలాగే జిల్లా పోలీసు అధికారులను కూడా ఈ కేసు ను 48 గంటల్లోగా చేదించి నిందితులను గుర్తించవలసిందిగా కోరడం జరిగింది. టీజీ వెంకటేష్ చొరవతో పోలీసులు ప్రత్యేక ద ృష్టి సారించి 24 గంటల్లోనే నిందితులను గుర్తించి అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగింది నిందితులను అరెస్ట్ చేసి జైలుకు పంపిన విషయం తెలిసి జిల్లా ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు .టీజీ వెంకటేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సింగవరం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ముఖ్య అతిధులుగా హాజరైన... యువ నాయకుడు మరియు యువ న్యాయవాది తాతిరెడ్డి మునీష్ రెడ్డి.



**నంద్యాల జిల్లా :-బండి ఆత్మకూరు ప్రతినిధి :-జనవరి 18 పల్లె వెలుగు** బండి ఆత్మకూర్ మండలం సింగవరం గ్రామంలో సంక్రాంతి పండుగ 16,17 సందఠరేగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. జట్టులు విజేతలు నిలిచిన వారికి నగదు బహుమతులు ముఖ్య అతిధులుగా వచ్చినవంటి తెలుగుదేశం పార్టీ ఏపీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి కార్యదర్శి ప్రముఖ సీనియర్ న్యాయవాది శ్రీ తాతిరెడ్డి తులసి రెడ్డి ,కుమారుడు యువ నాయకుడు %ఽ% యువ న్యాయవాది తాతిరెడ్డి మనీష్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు, తాతిరెడ్డి మనీష్ రెడ్డి కి సింగవరం గ్రామ పెద్దలు సర్పంచ్ సూల రామసుబ్బయ్య, %ూ%. నబీరేసుల్, ఎం. మణికంఠ, పి. ధను%శీ%జయ, పి. సోమశేఖర్,టి. వెంకట్ స్వామి, టి. చిన్న మల్లికార్జున,టి. పెద్ద మల్లికార్జున ఎం. నాగేంద్ర, ఎం. రాజు, బి. మోహన్ బాబు, కె.క ృష?మాచారి, కె. జగదీష్ఆచారి టీడీపి నాయకులు, యువకులు తదితరులు పూలమాలలతో శాలువాలతో వారికి పెద్దయెత్తున స్వాగతం పలికారు.



## నాటు సారా మద్యం బాటిల్లు ధ్వంసం



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 18 పల్లె వెలుగు** ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన మద్యం బాటిల్ లను అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరెండెంట్ ఆధ్వర్యంలో డ్యూటీ ఫైడ్ లిక్కర్ 43 కేసులలో (187.36 లీటర్లు ) మద్యం ను మరియు 03 కేసులలో నాటు సారా (29.46 లీటర్స్ )నాటు సారాను ధ్వంసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, విజయ్ కుమార్ ఆళ్లగడ్డ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా బట్టీలు ధ్వంసం,



**ఆత్మకూరుజనవరి 18 పల్లె వెలుగు** నాటసార తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి బట్టీలను ధ్వంసం చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై నారాయణరెడ్డి తెలిపారు, శనివారం జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు డిఎస్పి రామాంజి నాయక్ సూచనల మేరకు మండలంలోని సిద్ధాపురం గ్రామం డొంకులో గల సారా బట్టిలపై దాడులు నిర్వహించి ధ్వంసం చేశ మన్నారు, ఈ సందఠరేగా మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాటు సారా భట్టిలపై దాడులు చేసి8,ప్లాస్టిక్.డ్రమ్ములోని 1200 లీటర్లు బెల్లం ఊటను ధ్వంసం చేసి 15 లీటర్లు నాటు సారా సీజ్ చేసి కేసు నమోదు చేయడంజరిగిందన్నారు, నాటు సారా తయారీ రవాణా విక్రీయం చట్టరీత్య నేరమని సారానునిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలన్నారు, సారా తయారీని జీవనోపాధిగా ఎంచుకోకుండా సమాజంలో గౌరవంగా ఉండి వ ృత్తిని జీవనోపాధిగా ఎంచుకొని గౌరవంగా జీవించాలని అన్నారు, సారా వల్ల గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం వాటిల్లుతుందని గ్రామంలో సారా నిర్మూలకు ప్రతి ఒక్కరు క ృషి చేసి వారి వారి గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాడంలో భాగస్వాములు కావాలని కోరారు, సారాకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు, ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం పదిలం

### మహానంది మండలంలో ఘనంగా
### "స్వఛ ఆంధ్ర - స్వఛ దివస్" కార్యక్రమాలు

**మహానంది జనవరి 18 పల్లె వెలుగు –** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటారని తిమ్మాపురం గ్రామ సర్పంచ్ కల్లె శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో "స్వఛ ఆంధ్ర – స్వఛ దివస్" కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సందఠరేగా ఆమె మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన వాహనంలోనే వేయాలి అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు క ృషి చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్వఛ భారత్ మండల కో ఆర్డినేటర్ సురేష్,గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మరియు మహానంది దేవస్థానంలో ఈవో ఎన్. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు స్వఛ ఆంధ్ర – స్వఛ దివస్ కార్యక్రమాలలో పాల్గొని పారిశుద్ధ్య పనులు చేపట్టారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com